

మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
మంగళవారం । 21 । నవంబర్ । 2023 । పేజీలు : 16


# షాడో ఎంఎల్‌ఏ తీరుతో సొంత పార్టీలోనే అసంతృప్తి

– చాలా మంది వేరే పార్టీలోకి వలసలు
– వ్యవహార శైలి మార్చుకోకపోతే ఓటమి తప్పదంటున్న కార్యకర్తలు
– అక్కడి ఇన్‌ఛార్జి కూడా ఏమీ చేయలేని స్థితి

ఇల్లందు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి హరి ప్రియ నాయక్ పై నియోజకవర్గంలో ఎవరికీ ద్వేషం లేదు. అవిశ్వాసం లేదనడంలో అతిశయోక్తి లేదు. ఆమె పలకరింపు, వ్యవహార శైలి అటువంటిది. దీనికి భిన్నంగా షాడో ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన ఆమె భర్త తీరు ఉంది. ఆయన వ్యవహార శైలి, విధివిధానాలు సొంత పార్టీ నేతల్ని, నాయకుల్ని కలవరపడుతున్నటువంటి పరిస్థితి నెలకొంది. ఇల్లందుకు ఇన్‌ఛార్జిగా వెళ్లిన ఎంపీ కూడా ఏమీ చేయలేని పరిస్థితి. ఆయన మాట వినేది లేదు. షాడో ఎంఎల్‌ఏ వ్యవహార శైలి వల్ల అక్కడ ఇన్‌ఛార్జిగా ఉన్న ఎంపీ ఏదో పేరుకే ఉన్నట్లు తెలుస్తోంది.




**ఇల్లందు, నవంబర్ 18 (మనం న్యూస్):** షాడో ఎంఎల్‌ఏ తీరు వల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు తీవ్ర నష్టం చేకూరే అవకాశాలు కనిపిస్తునానయి. ఎవరైనా పార్టీ మారితే వారిపై అవాకులు, చెవాకులు పేలడం, బెదిరించడం నిత్య కృత్యం. ఈయన వ్యవహార శైలి వల్ల కాంగ్రెస్‌కి విజయం చేకూరే పరిస్థితులు ఏర్పడుతున్నాయని సొంత పార్టీ నాయకులు నేతలు విమర్శిస్తున్నారు. అయినా తన వ్యవహార శైలిలో మార్పు రాని దుస్థితి, పార్టీ ప్రజా ప్రతినిధులు నేతలు కాంట్రాక్టర్లు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజానీకం కూడా ఆయన వ్యవహార శైలిపై ఇబ్బంది పడుతుంటారు. ఆయన దండం పెడతారు అదే ఎదుటి వారికి గండం అలా భావిస్తున్న పరిస్థితి, ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పరిధిలో అనేకమంది ఆయనతో విభేదాలు ఉన్నాయి. చాలా మంది పార్టీకి రాజీనామాలు చేసి వేరే పార్టీలో చేరుతున్నారు. ఆయన తన వ్యవహార శైలిలో ఎటువంటి మార్పు లేదు అని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయన చెప్పిందే వేదం అనే కోణంలో వ్యవహరించడం వల్ల ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తో పాటు కొందరు వార్డు మెంబర్లు కో ఆప్షన్ నెంబర్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. నియోజకవర్గం పరంగా పలువురు కాంగ్రెస్ గూటికి చేరడంతో ఓటమిపాలైతామనే భయం తో విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి అసంధర్భ ప్రేలాపనలు పేలుతున్నాడని విమర్శిస్తున్నారు. ఇల్లందు నియోజకవర్గంలో

# నేడు జిల్లాకు కేసీఆర్ రాక

**మధిర, వైరాలో ప్రజా ఆశీర్వాద సభలు**
**కమల్‌రాజ్, మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రసంగించనున్న సిఎం**
**ఏర్పాట్లు పూర్తి చేసిన బిఆర్ఎస్ నేతలు**



**ఖమ్మం, నవంబర్ 20(మనం బ్యూరో):** బీఆర్ఎస్ అధి నేత, ముఖ్య మంత్రి కేసీఆర్ మంగళవారం జిల్లాకు రానున్నారు. మధిర, వైరా నియోజకవర్గాల్లో జరిగే ప్రజా ఆశీర్వద సభల్లో పాల్గొననున్నారు. మధ్యా హ్నం ఒంటి గంటకు మధిరలోని ఆత్కూరు క్రాస్రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సభలో బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్రాజు విజయాన్ని కాంక్షిస్తూ ప్రసంగించనున్నారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా వైరాకు చేరుకుంటారు. బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రసంగిస్తారు. అక్కడి నుండి మహబూబాబాద్ జిల్లా మరిపెడకు చేరుకుంటారు. ఇప్పటి వరకు జిల్లాలో జరిగే ఏడు ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. అక్టోబర్ 27న పాలేరు సభలో పాల్గొన్నారు. నవంబర్ 1న సత్తుపల్లి, ఇల్లందు సభల్లో, నవంబర్ 5న కొత్తగూడెం, ఖమ్మం సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. నవంబర్ 13న దమ్మపేట, బూర్గంపాడు సభల్లో పాల్గొని అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రసంగించారు. తిరిగి మంగళవాం జిల్లాలోని మధిర, వైరా నియోజకవర్గాలలో జరిగే సభలకు హాజరు కానున్నారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 9 నియోజకవర్గాల్లో సిఎం సభలు జరిగాయి. ఒక్క భద్రాచలం మాత్రమే మిగిలింది. సిఎం సభలతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది.


## మధ్యవర్తులు లేని ఎమ్మెల్యేని...!

నా చరిత్ర మీ ముందుంది...
నా భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది
ప్రజా సమస్యలపై పరామర్శలు మొదలుపెట్టిందే నేను
బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర

6లో..

## స్థానికుడిని... ఆదరించాలి

రోడ్‌షోలో మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

2లో..

## ఖమ్మంలో పదికి పది సీట్లు గెలుస్తాం

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ప్రజల ఆశీర్వాదం
మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి

మెయిన్‌లో





# స్థానికుడిని...ఆదరించాలి

## రోడ్‌షోలో మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, నవంబర్ 20(మనం బ్యూరో):** ఖమ్మం నగరం 22, 38వ డివిజన్ నందు ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. నేను ఖమ్మం బిడ్డను.. ఇక్కడి వాడిని. ఇక్కడే పుట్టిన ఇక్కడే పెరిగిన.. స్థానిక బిడ్డలను ఆదరించాలి..గడచిన ఐదేళ్లలో ఇక్కడ జరిగినంత అభివృద్ధి మరెక్కడా జరగలేదు, ఖమ్మంలో ఎప్పుడూ జరగలేదన్నారు. చేసిన అభివృద్ధి మీ కళ్ళ ముందే ఉంది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి గతంలో ఖమ్మంలో చెల్లని రూపాయి.. పాలేరు లో చెల్లలేదు.. మళ్ళీ ఖమ్మం వచ్చింది.. ఇన్నాళ్ళు కనిపించలేదు.. ఎన్నికలు వచ్చినయి మళ్ళీ కనిపిస్తున్నారు. ఏ మొహం పెట్టుకుని వస్తున్నాడు.. ప్రజలు ప్రశ్నించాలన్నారు. ఖమ్మంలో ఆ పెద్దమనిషి ప్రజలకు గుర్తుండిపోయేది పని ఒక్కటి చెప్పాలి..ఎం చేశారో చెప్పాలి.. అర్థ రహిత మాటలు తప్పితే ఖమ్మంకు చేసింది గుండు సున్నా అన్నారు. ప్రజలు ఆలోచన చేయాలి. కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# నిరుద్యోగులకు శీనన్న అండగా ఉంటారు..

## – కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. వరుస నోటిఫికేషన్లతో న్యాయం
## – 'రైట్ ఛాయిస్' ఉద్యోగార్థులతో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి

**ఖమ్మం, నవంబర్ 20(మనం న్యూస్):** నిరంకుశ బీఆర్ఎస్ ప్రభుత్వం పోటీ పరీక్ష పత్రాల లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని, మీ అందరికీ పొంగులేటి శీనన్న అండగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం చేస్తారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన రైట్ ఛాయిస్ అకాడమీ ఉద్యోగార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎవరూ అధైర్య పడవద్దని, మన కాంగ్రెస్ సర్కార్ వచ్చాక వరస నోటిఫికేషన్లు ఉంటాయని తన మాటగా ఇక్కడ అభయం ఇవ్వమన్నారని తెలిపారు. చైతన్యవంతమైన మీరంతా.. భారీ మెజారిటీ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైట్ ఛాయిస్ నిర్వాహకులు మెండెం కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ బయోడేటా దరఖాస్తులను ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. మెండం కిరణ్ కృషి అభినందనీయమని ప్రశంసించారు. మాజీ మంత్రి తుమ్మల : కూడా హాజరై.. నిరుద్యోగులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. లీకేజీలు లేని పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆవశ్యకతను తమ ప్రాంతాల్లో వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైట్ ఛాయిస్ అకాడమీ నిర్వాహకులు మెండెం కిరణ్, జ్యోతిర్మయి, వందలాది నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.



# షాడో ఎంఎల్ఏ తీరుతో..

(మొదటి పేజీ తరువాయి)

వేరే పార్టీ గెలిచిందంటే అది షాడో ఎమ్మెల్యే వ్యవహార శైలి వల్లే జరిగిందని ప్రతి ఒక్కరి నోట వినిపిస్తోంది. ఆయన వ్యవహార శైలిలో మార్పు లేదని పార్టీ నేతల కు అధిష్టానానికి తలనొప్పి లా తయారయ్యాడని ముఖ్య నేతలు అధిష్టానం కలవర పడుతున్నారు. ఈ మధ్యకాలంలో గార్ల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య పై, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఘాటు పదజాలంతో విమర్శలు చేశారు. శ్రీనివాసరెడ్డి పాలేరులో గెలుస్తావా అని విమర్శిస్తూ నువ్వు గెలిస్తే నా వంశం పేరు మార్చుకుంటానని ఆక్రోశానికి లోనై ప్రగల్భాలు పలకడంతో సొంత పార్టీ నాయకులు విస్తుపోయిన పరిస్థితి. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్థాయి లేదని మరికొందరు విశ్లేషకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈయన వ్యవహార శైలిపై మండిపడ్డ ఎంపీపీ కూడా కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. ఇవన్నీ నడుస్తున్న తరుణంలో హరిప్రియ యూత్ గా కొనసాగిన మెరుగు కార్తీక్ తన అనుచర బృందం తో కాంగ్రెస్ గూటికి చేరారు. ఇంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పట్టణంలోని పలు వార్డులలో కోరం కనకయ్య దమ్మలపాటి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో మరికొందరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అభిమానులు ఏరోజుకారోజు పార్టీ మారుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు ఏరోజుకారోజు మారుతున్నాయి. పార్టీపై అభిమానం ఉన్న ప్రజానీకం వ్యక్తిపై ఉన్న విద్వేషానికి పార్టీ మారుతున్నామనేటువంటి పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా తన వ్యవహార శైలి మార్చుకోకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

# అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు

## – వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్
## – ఏన్కూరులో ఎన్నికల ప్రచారం
## – కార్యకర్తలతో.. భారీ ర్యాలీ



**ఏన్కూరు, నవంబర్ 20(మనం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఆ పార్టీ వైరా అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ ఉద్ఘాటించారు. సోమవారం ఏన్కూరు మండలంలోని గార్లఒడ్డు, నూకలంపాడు, జన్నారం, ఎస్టి కాలనీ, ఏన్కూరు, భగవాన్ నాయక్ తండా, అక్కినాపురం తండా, హిమాంనగర్, రేపల్లెవాడ, మేడేపల్లి, నాచారం, గంగుల నాచారం, భద్రుతండా, రాజులపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గార్లఒడ్డు శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. అవినీతి బిఆర్ఎస్ పార్టీని అంతమొందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. ప్రతి మహిళకు నెలకు రూ.2500, రూ.500కే గ్యాస్ సిలిండర్, 24 గంటల ఉచిత విద్యుత్, రూ.2 లక్షల రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ మేడ ధర్మారావు, సిపిఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, నాయకులు వేముల కృష్ణ ప్రసాద్, స్వర్ణ ప్రహ్లాదరావు, చందమామ నరసింహారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, వక్కంతుల నాగార్జున, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు



**మధిర,నవంబర్20(మనం న్యూస్):** మధిర పట్టణంలో మంగళవారం జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు ,జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు కోరారు. సోమవారం సభ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు భారీ శ్రేణులు బిఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 100 స్థానాల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే అగ్రగామిగా నిలిచాయన్నారు. రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటలు విద్యుత్తు, దళిత బంధు, తదితర పథకాలు అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరాయని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు, మొండితోక జయకర్, బిఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిత్తారి నాగేశ్వరావు, రంగి శెట్టి కోటేశ్వరరావు, , రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరరావు, చావా వేణు, అరిగే శ్రీనివాసరావు ,యన్నం శెట్టి అప్పారావు, కరివేద సుధాకర్, శీలం వెంకటరెడ్డి, కటికల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కురుమల అభివృద్ధిని గుర్తించిన కాంగ్రెస్‌ని గెలిపించాలి

## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు



**ఖమ్మం, నవంబర్ 20(మనం న్యూస్):** యాదవ, కురుముల అభివృద్ధిని గుర్తించిన కాంగ్రెస్‌ని గెలిపించాలని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు కోరారు. ఈ నెల 22న ఖమ్మం- ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలు నందు జరుగు యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని, గతంలో యాదవ కురుమలను గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసి,నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పాండురంగాపురం, జూబ్లీ పుర ప్రాంతాలలో యాదవ కురుమల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేషన్ విలీన గ్రామాలలో గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇస్తామని ఇచ్చిన హామీతో కెసిఆర్ కు పాలాభిషేకం చేయడం జరిగిందని, గేదెలు ఇవ్వకపోగా గొర్రెల కోసం డీడీలు కట్టించుకుని మోసం చేశాడని అన్నారు. మాట తప్పిన కేసీఆర్ కు , మాట ఇస్తే కట్టుబడి ప్రాణాల్ని సైతం లెక్కచేయని యాదవ కురుమల సత్తా చూపాల్సిన అవసరం వచ్చిందన్నారు. నాడు యాదవ కురుమల అవస్థలు చూసి గొర్రెల సంఘాలుగా గుర్తించి, ఫెడరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఎన్సీడీసీ పథకాన్ని అడ్డుపెట్టుకొని గొర్రెల పంపిణీ పథకం కింద పేరు మార్చి పథకాన్ని దుర్వినియోగం చేశాడని విమర్శించారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కాల్వ నరసింహారావు మూడుముంతల గంగరాజు , బమ్మిడి శ్రీనివాస్, మేడబోయిన చిన్న మల్లేశం పోలునేటి నేటి కృష్ణ, కెంచా సత్యనారాయణ కోటి, మల్లెబోయిన లక్ష్మణ్ జక్కుల ప్రకాష్, ఉదయ్ కుమార్ తోడేటి వెంకన్న బోళ్ల కోటి, పరమేష్, బింగి నాగమ్మ, జట్ట,కృష్ణయ్య దెయ్యాల నాగేశ్వరరావు, మిరాటి బీ రేష్ ఎద్మి రామకృష్ణ, నారి శ్రీను రేగు రవీందర్, కాటం. సంపత్ బంటు శ్రీశైలం , దెయ్యాల ఐలయ్య,బండ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బీఎస్పీ ఇంటింటి కి బొట్టు కార్యక్రమం

– స్వచ్ఛందంగా పాల్గొంటున్న ప్రజలు – ఉప్పల మంజుల – దుంపల సాయిచరణ్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం



**కూసుమంచి, నవంబర్ 20(మనం న్యూస్):** కూసుమంచి మండలంలో బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వర్లు గెలుపు కోసం బిఎస్పి పార్టీ మండల అధ్యక్షులు దుంపల సాయిచరణ్ , మహిళా అధ్యక్షురాలు ఉప్పల మంజుల నాయకత్వంలో మండలంలో ప్రచారం జోరుగా జరుగుతోంది. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రచార రథాల ద్వారా ఇప్పటికే రెండు మూడు సార్లు ప్రచారం చేశారు. మండలంలో ప్రతి గ్రామాలు, ప్రతి ఇల్లు తిరుగుతూ ,మహిళలకు బొట్టు పెడుతూ ప్రచారంలో గుర్తుని ఏనుగు గుర్తును చూపెడుతూ, ఏనుగు గుర్తుపై ఓటు వేసి అల్లిక వెంకటేశ్వరరావు, ఏనుగు గుర్తును చూపెడుతూ, ఏనుగు గుర్తుపై ఓటు వేసి అల్లిక వెంకటేశ్వరరావు మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు,, ప్రచారం చేస్తున్న సందర్భంలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, అల్లిక వెంకటేశ్వరరావుని గెలిపించడం ఖాయం అని ప్రజలు అంటున్నారని, ఉప్పల మంజుల ,దుంపల సాయి చరణ్ తెలిపారు, ప్రస్తుతం ఉన్న పార్టీలలో అసంతృప్తి వాదులు మొత్తం బిఎస్పీకి ఓట్లు వేస్తామని హామీ ఇస్తున్నారని తెలిపారు , అల్లిక వెంకటేశ్వరరావు సామాజిక వర్గానికి చెందిన ప్రజలు మొత్తం కూడా ఆయనకి ఓట్లు వేస్తామని హామీ ఇచ్చారని అన్నారు, కూసుమంచి మండలంలో నాయకను గూడెం ,పాలేరు ,కూసుమంచి, జిల్లా చెరువు ,నేలపట్ల ,పోచారం ,ముత్యాల గూడెం, గట్టుసింగారం ,పెరిక సింగారం,కూసుమంచి మండలంలో ఈశ్వర మాదారం ,రాజుపేట ,మల్లేపల్లి, సీతిలి తండా, బూరెలు గుట్ట తండా, నరసింహులగూడెం, గైగోల్ల పెల్లి , కొత్తూరు, దుబ్బ తండా, పూరియ తండా ,బోడియా తండా ,చింతల తండా, దేవుడు తండా, ధర్మా తండా, కొత్త తండా, గంగ బండ తండా ,హోలియా తండా, వాలియా తండా, తదితర గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన సభలలో వారు మాట్లాడుతూ , బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరావుని గెలిపిస్తే పాలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం అని హామీ ఇచ్చారు , పాలేరు నియోజకవర్గానికి , ప్రతి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ , ఇంటర్మీడియట్ కాలేజీ ,24 గంటలు సౌకర్యం కలిగి ప్రభుత్వ హాస్పిటల్స్ అధికారంలోకి రాగానే ప్రభుత్వం ద్వారా కట్టిస్తామని చెప్పారు, నిరుద్యోగ సమస్య పరిష్కరించేటట్టు కృషి చేస్తామని తెలిపారు, ప్రజల మౌలిక సమస్యలు ఎన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,మండల నాయకులు ,యువతి ,యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొంగులేటి గెలుపు ఎవరు ఆపలేరు

కాంగ్రెస్కు ఓటు వేస్తే అభయహస్తం
కూసుమంచి మండలంలో కాంగ్రెస్ ప్రభంజనం
పల్లె పల్లెల్లో పొంగులేటికి గెలుపు దీవెనలు
పొంగులేటి గెలుపు అప్పుడే ప్రజలు నిర్ణయించారు
– పొంగిలేటి ముఖ్య అనుచరుడు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి



**కూసుమంచి , నవంబర్ 20 ( మనం న్యూస్ ).** : పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు ప్రజలు ఖాయం చేశారని పొంగిలేటి ముఖ్య అనుచరుడు గురవాయిగూడెం మాజీ సర్పంచ్ బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి అన్నారు, పొంగిలేటి పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా విస్తృతంగా తిరుగుతున్న క్రమంలో బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ , కూసుమంచి మండలంలో పొంగిలేటి శ్రీనివాసరెడ్డి జన సునామీ సృష్టిస్తున్నారన్నారు, ఏ ఊరు వెళ్లిన , ఏ పల్లె వెళ్లిన, ఏ తండా వెళ్లిన, ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ,హారతులు పడుతున్నారని, ప్రజల దీవెనలు పుష్కలంగా ఉన్నాయి అని, ముఖ్యంగా గిరిజన ప్రజలు ,గిరిజన మహిళలు, ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని, తమ జీవితాలకు తన కుటుంబాలకు అభయాసం అందించే నాయకుడు కావాలని కోరుకుంటున్నారని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించే ఆరు గ్యారెంటీల హామీలను ప్రజలు నమ్ముతున్నారని సగర్వంగా ప్రకటించారు, పాలేరు నియోజకవర్గంలో పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గెలిస్తే ప్రభుత్వ పరంగా గాని ,వ్యక్తిగతంగా గాని ప్రజలకు ఎంతో సేవ చేస్తారని , ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటారని, ప్రతి గ్రామంలో ప్రతి సమస్యను దగ్గరుండి పరిష్కరిస్తారని, పాలేరు ప్రజలపై పొంగిలేటికి అంత ప్రేమ ఉన్నదని అన్నారు, పొంగులేటి ట్రస్టు ద్వారా గతంలో ఆయన కూసుమంచి మండలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, పదవి ఉన్నా లేకున్న ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్నటువంటి గొప్ప దేవుడని, గొప్ప మనసున్నన మహారాజని అలాంటి గొప్ప వ్యక్తిని ప్రజలందరూ ఆదరించాలని అన్నారు, కూసుమంచి మండలంలో చాలామంది రైతులకు రైతు రుణమాఫీ రాలేదని , చాలామందికి పింఛన్లు రావడం లేదని, అనేక మంది రైతులు భూ సమస్య పరిష్కారం గాక ఇబ్బందులు పడుతున్నారని , ప్రభుత్వ ఫలాలు అందటం లేదని , కూసుమంచి మండలంలో 24 గంటల సౌకర్యం కలిగిన ప్రభుత్వ ఆస్పటల్ లేదని, విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజ్ గాని, డిగ్రీ కాలేజ్ గాని లేదని ,అర్హులైన నిరుపేదలకు ఇండ్లు లేవని ,ఇండ్ల స్థలాలు కలిగిన వారికి కూడా ఇండ్లు లేవని, ఇలాంటి అనేక సమస్యలు పొంగిలేటి శీనన్న దగ్గరుండి పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తారని , కనుక ప్రజలందరూ కూడా ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు అయినటువంటి చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# తమ్మినేని గెలుపు కోసం సిపిఎం గడపగడప ప్రచారం

**కూసుమంచి, నవంబర్ 20(మనం న్యూస్)** :సిపిఎం పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం గెలుపుని కాంక్షిస్తూ , కూసుమంచి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంతలో ప్రచారం విస్తృతంగా జరిగింది, మండల సెంటర్లో ప్రతి షాపులు తిరిగి సుత్తి కొడవలి నక్షత్రం పై ఓటు వేసి తమ్మినేని వీరభద్రాన్ని గెలిపించాలని, మండల నాయకులు ఓటర్ మహాశయులను వేడుకున్నారు, ఈ ప్రచార కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి, తోటకూర రాజశేఖర్,, గన్యా నాయక్, బాసు నాయక్ ,కుక్కిరేణి వెంకన్న, బిక్కసాని గంగాధర్, తుషాకుల లింగయ్య, చీర్ల రాధాకృష్ణ, గుర్రై గూడెం నర్సిరెడ్డి, జువ్వాది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని లక్ష మెజారిటీతో గెలిపించాలి

– గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు ఓయూ జేఏసీ నేత శరత్ నాయక్



**కూసుమంచి, నవంబర్ 20(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా కూసుమంచి పట్టణంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా గిరిజన శక్తి అధ్యక్షులు జర్పుల శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ, ఓయూ జేఏసీ,తెలంగాణ నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ జెఏసి నేత శరత్ నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1400 మంది విద్యార్థి, నిరుద్యోగులు చేసిన త్యాగాలను కల్వకుంట్ల కుటుంబం మాత్రమే భోగాలు అనుభవిస్తుందని రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలను టిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుపరచలేదని గిరిజనులకు మూడు ఎకరాలు భూమి ఇవ్వనీ ప్రభుత్వం, గిరిజన గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా చేయనీ ప్రభుత్వం, జీవో నెం.3 రద్దయిన దాని గురించి మాట్లాడనీ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు నింపనీ బిఆర్ఎస్ ప్రభుత్వం, పోడు భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం , ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇష్టం వచ్చినట్టు వేరే పథకాలకు కేటాయించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని గిరిజనులకు ఓట్లు అడుగుతున్నారని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ప్రశ్నించారు,ఇచ్చిన హామీలను మరచి కమిషన్ల కోసం మాత్రమే ప్రభుత్వాన్ని నడుపుతూ పేపర్ లీకేజీలు, కాలేశ్వరం కమిషన్లు, లిక్కర్ స్కాములు, సాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా లతో తెలంగాణ సంపదను దోచుకుంటూ రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులో నెట్టేసి అవినీతి చేస్తూ ఒక్క కుటుంబం మాత్రమే బాగుపడిందని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తెలిపారు, ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలు, ఆర్టీసీ కార్మికుల ఆత్మహత్యలు, ఉద్యోగ క్యాలెండర్ లేక నోటిఫికేషన్లు ఇవ్వక నిరుద్యోగుల ఆత్మహత్యలు, జీఓ 317 ద్వారా ఉద్యోగుల ఆత్మహత్యలు, రైతుల ఆత్మహత్యలు, గ్రూప్1 పేపర్ లీకేజీ,ఎంసెట్ పేపర్ లీకేజీలు, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసిన కుటుంబ పాలన నుండి తెలంగాణ తల్లి సంకెళ్లను విడిపించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని సబ్బండ వర్గాల ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. అవినీతి పాలనకు ఆత్మ గౌరవానికి మధ్యన జరుగుతున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం నిలబడే విధంగా కుటుంబ పాలన నుండి, నిరంకుశ, నియంతృత్వ పాలన నుండి నియంత పాలన నుండి,తెలంగాణను విముక్తి పరచాడానికి ప్రజలందరూ చైతన్యవంతులై కెసిఆర్ ను ప్రగతి భవన్ నుండి ఫామ్ హౌస్ కి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సెట్రం నాయక్, బోడియా తండా సర్పంచ్ వెంకన్న నాయక్, జిల్లా గిరిజన నాయకులు రాములు నాయక్, గిరిజన శక్తి పాలేరు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషోర్ నాయక్,గిరిజన నాయకులు ఉపేందర్ నాయక్, హరి నాయక్, కుమార్, ప్రవీణ్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవం కోసం కాంగ్రెసు ను గెలిపించాలి

**సబ్బండ వర్గాలను కేసీఆర్ మోసం చేశాడు**

**రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు**



**కూసుమంచి, నవంబర్ 20(మనం న్యూస్):** తెలంగాణ ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని ఉద్యమ కారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారుల పోరం కమిటీ మీటింగ్ సోమవారం నాడు కూసుమంచి ఎస్సార్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఉద్యమకారుల సమన్వయ మీటింగులో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని, పేదలకు ఇందిరమ్మ ఇల్లా నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు , మహిళలకు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, ప్రతినెల 2,500 ఇవ్వాలని కోరారు, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డులు ఇవ్వాలని పిలుపునిచ్చారు, వృద్ధులకు నెలకు నాలుగు వేలు పింఛనివ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఖమ్మం జిల్లా కన్వీనర్ బచ్చల పద్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు, అవకాశవాద, ఫిరాయింపు రాజకీయాలను ఓడించండి

**– సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**వైరా, నవంబర్ 20(మనం న్యూస్ ):** డబ్బు రాజకీయాలు, అవకాశవాద రాజకీయాలు, ఫిరాయింపు రాజకీయాలను ఓడించాలని, ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని, సిపిఐ(ఎం)కు ఓటు వేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం వైరా పట్టణంలో సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి ముఖ్య వీరభద్రం ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే వారు,పరిష్కరించాలని ప్రభుత్వాలను నిలదీసే వారు అబివృద్ధి కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే వారు ఎవరూ? అని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. గండగలపాడు గ్రామానికి చెందిన బోడేపూడి వెంకటేశ్వరరావు మధిర నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి సిపిఐ(ఎం) శాసనసభ పక్ష నేతగా రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం, వ్యవసాయ కార్మికులు, చిన్న వ్యాపారాలు, ప్రజలందరి సమస్యల పైన గొంతెత్తి మాట్లాడి పరిష్కారం కోసం ప్రభుత్వాలను ఒప్పించే వాడిని, ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించినచరిత్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. వైరా నియోజకవర్గంలో మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో సిపిఐ(ఎం) అభ్యర్థి తప్పా, గెలిచిన వాళ్ళు, ఓడిన వాళ్ళు అందరూ పార్టీలు పిరాయించారని,2009, 2014, 2018 ఎన్నికల్లో గెలిచిన చంద్రావతి, మదన్ లాల్, రాముల నాయక్ ముగ్గురు ఎమ్మెల్యేలు ఒకే కారు ఎక్కి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు గెలిచే వాళ్ళు ఎవరైనా సరే మళ్ళీ కారెక్కే ప్రమాదం ఉందని తెలిపారు.వైరా ప్రజలు ప్రజలందరి ఇచ్చిన తీర్పుకు భిన్నంగా ప్రజల అభిప్రాయాలను, ఆలోచనలను, ఆకాంక్షలను మోసం చేసి పార్టీలు ఫిరాయించిన వాళ్లు మళ్లీ పోటీ చేస్తున్నారని పార్టీలు పిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సిపిఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే మళ్ళీ ఐదు సంవత్సరాలు అదే పార్టీలో ఉంటారని గ్యారంటీ లేదని, గ్యారెంటీ లేని వాళ్లను గెలిపిస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు. వైరా రిజర్వాయర్ కింద పంటలు పండక పోతే వ్యాపారాలు దెబ్బతింటాయని, సాగర్ జలాలతో వైరా రిజర్వాయర్ నింపాలని, సాగునీటి కోసం, మద్దతు ధరల కోసం, పంటలు మునిగిపోయినా, ఎండిపోయినా పంటలు కొనుగోలు చేయకపోయినా పోరాడుతున్న సిపిఐ(ఎం) గెలిపిస్తే గోదావరి, కృష్ణా జలాలు వైరా రిజర్వాయర్ కు తీసుకువచ్చి పంటలు ఎండిపోకుండా రెండు పంటలు పండే విధంగా చూసే బాధ్యత సిపిఎం పార్టీ తీసుకుంటుందని అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పోరాడి సాగునీటి ప్రాజెక్టులు సాధించిన కమ్యూనిస్టులకు ఓట్లు వేస్తే బయట పోరాడుతామని, అసెంబ్లీలో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో మాట్లాడలేని వారికి, రోడ్లమీద పోరాటం చేయలేని వారికి ఓట్లు వేస్తే సమస్యలు పరిష్కారం కావని అన్నారు. చైతన్యవంతమైన వైరా ప్రజలు, వ్యాపారస్తులు ఆలోచించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని, భూక్యా వీరభద్రం ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, బొంతు సమత, గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, హరి వెంకటేశ్వరరావు కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నరసింహారావు, పారుపల్లి కృష్ణారావు, గురుగుంట్ల శ్రీనివాసరావు, మల్లెంపాటి ప్రసాదరావు, షేక్ జమాల్ సాహెబ్, మాడపాటి మల్లికార్జునరావు, బాణాల శ్రీనివాసరావు, ఓర్సు సీతారాములు, ఎనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, రుద్రాక్షుల నరసింహచారి, దేవబత్తి నరసింహారావు, నూకల వెంకటేశ్వరరావు, చిత్తారు మురళి, షేక్ నాగుల్ పాషా, పాపగంటి రాంబాబు, దేవుళ్ళ కృష్ణ, చావా కళావతి, బందెల అమృతమ్మ, దేవబత్తిని లక్ష్మీతులసి, దేవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చట్టాలను తీసుకువచ్చిన ఘనత కమ్యూనిస్టు పార్టీలదే

**– డబ్బు రాజకీయాలను ఓడించండి ...**
**– జనాల కోసం పనిచేసే నాయకున్ని గెలిపించండి...**
**– సిపిఎం పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం**



**తిరుమలాయపాలెం, నవంబర్ 20 (మనం న్యూస్) :** కేంద్ర రాష్ట్రాలలో ఏ ప్రభుత్వాలు ఏర్పడిన ఆ ప్రభుత్వాల మెడలు వంచి ప్రజలకు ఉపయోగపడే చట్టాలను చట్టసభల్లో అమలు చేయించి ప్రజలకు అందించిన ఘనత సిపిఎం పార్టీదనని సిపిఎం పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం మండలంలోని సోలిపురం మంగ్యా తండా హేలవాత్ తండా ముజాయితిపురం ఏనుకుంట తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనాడు కేంద్రంలో యుపిఏ 1 సర్కార్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని, చట్టసభలో ప్రభుత్వాలు మెడలు వంచి ఆమోదింప చేసిన చరిత్ర ఘనత కమ్యూనిస్టు పార్టీలదే, ముఖ్యంగా సిపిఎం పార్టీదినని అన్నారు. రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాడి గిరిజనులకు, అడవి బిడ్డలకు పోటు భూమి హక్కుపత్రాలను, అడవి బిడ్డలకు అందజేయించిన ఘనత సిపిఎం పార్టీ దేనిని, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేసింది అంటే ఆరోజు కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సైకిల్ యాత్ర ఫలితమేనని, ఆరోజు దళిత వాడలు అభివృద్ధి కోసం నేను ఒక 50 మంది యువకులతోనే రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేశారని, ఆయాత్ర ఫలితంగానే నేడు=% రాష్ట్రంలో ఎస్సి సబ్ ప్లాన్ అమలు ఉందని, ఆనాడు ప్రభుత్వాలు ఆ చట్టాన్ని తీసుకువచ్చాయని నేడు ఆ ఫలితంగానే, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయడంతో ఈ రోజు ప్రతి ఎస్సీ కాలనీలలో ఈరోజు గ్రామాల్లో సిసి రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందంటే అది కమ్యూనిస్టు పార్టీ కెవిపిఎస్ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి సైకిల్ యాత్ర ఫలితమేనని ఆయన గుర్తు చేశారు. అలాగే ఈరోజు గోదావరి జలాలను పాలేరు జలాశయంలో మేము సీతారామతో కలుపుతామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఆనాడు నేను చేసినటువంటి దుమ్ముగూడెం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నేను చేసినటువంటి పాదయాత్ర ఫలితమేనని తమ్మినేని వీరభద్రం అన్నారు.డబ్బు రాజకీయాలను ఓడించండి... జననాయకుని గెలిపించండి...నేడు పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నటువంటి నాయకుల చరిత్ర చూసి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, డబ్బు సంచులతో వేలకోట్ల కాంట్రాక్టు, పనులు చేస్తూ అందులో అవినీతికి పాటుపడుతూ, సంపాదించిన అక్రమ సంపాన్నతో ప్రజలను అంగడి సరుకులకు లా కొనుగోలు చేసి ఓట్లు వేపిచ్చుకుందామని వారు భావిస్తున్నారని, అలాంటి డబ్బు రాజకీయాలు బి ఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని, డబ్బు సంచులు పట్టుకొని ఏ పార్టీ అధికారంలోకొస్తే ఆ పార్టీలోకి,తనకు పార్టీ టికెట్ ఇవ్వకపోతే, వేరే పార్టీ లోకి వెళ్లడం, ఇలా రాజకీయాలలో ఊసరవెల్లిగా రంగులు మారుతున్న నాయకులను ప్రజలు తిరస్కరించాలని, జన సమస్యల కోసం, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజాసంఘాల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల మధ్యలో ఉన్నటు వంటి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ అభ్యర్థి అభ్యర్థి నైనా నన్ను ప్రజలు ఆదరించి, ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని తమ్మినేని వీరభద్రం కోరారు. ప్రజా గొంతుకను అసెంబ్లీకి పంపండి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ప్రజల సమస్యలపై నిత్యం పోరాటాలు, చేస్తూ ప్రజల హక్కులు సాధించడంలో, పోలీస్ తూటాలను లెక్కచేయకుండా, ప్రజల కోసం పనిచేసే నాయకులను,ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న నాయకులను అసెంబ్లీకి పంపాలని, అలా ప్రజా సమస్యలపై తన గొంతుకనే ప్రజా సమస్యలను అసెంబ్లీ ఎన్నికల్లో తన గొంతుకనే ప్రజా సమస్యల పరిష్కారం ఉపయోగించి, అసెంబ్లీలో ప్రజా వాణి నీ వినిపించే దమ్ము ధైర్యం, ప్రజల మనిషి తమ్మినేని వీరభద్రం ఆయన్ని ప్రజలు గెలిపించుకోవాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని సోలిపురం గ్రామంలో తమ్మినేని వీరభద్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అంగిరేకుల నరసయ్య బింగి రమేష్ వశపొంగు వీరన్న మోటపోతుల శ్రీను పల్లి రమేష్ అన్న బత్తుల సత్తిబాబు కొత్తపల్లి వెంకన్న ఎగినాటి వెంకట్రావు కోట ఉపేందర్ రెడ్డి కోట శ్రీనివాసరెడ్డి దొండేటి నిర్మల్ రావు నాగటి సురేష్ దాసరి మహేందర్ తుళ్లూరు నాగేశ్వరరావు పల్లి రమేష్ పాల్గొన్నారు.

# విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి విస్తరణను అడ్డు కుందాం నిరంకుశ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగడదాం

**సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హరగోపాల్**



**కూసుమంచి, నవంబర్ 20 (మనం న్యూస్) :** రాష్ట్ర సహజ వనరులను కొల్లగొడుతూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ,ప్రజా వ్యతిరేక ,నిరంకుశ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హరగోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , దేశవ్యాప్తంగా కార్పొరేట్ అనుకూల విధానాలతో , ఫాసిస్ట్ స్వభావంతో విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి పార్టీ విస్తరణ రాష్ట్రంలో అడ్డుకోవాలని నేటి యువతకు పిలుపునిచ్చారు, 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తరువాత , ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి, భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించారు ,మొదటిసారి ఎన్నికలు గెలిచిన తెలంగాణ రాష్ట్ర సమితికి ప్రజలకు సేవ చేయడానికి సమయం సరిపోలేదని రెండవ సారీ గెలిపించినారు, కానీ రెండుసార్లు అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది, ప్రజలపై నిర్బంధాన్ని ప్రయోగించి , ప్రజల హక్కులను హరించి వేసింది అన్నారు, ప్రజా సమస్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి మేధావులకు కనీసం సమయం కూడా ఇవ్వట్లేదు అని విమర్శించారు, ఉద్యోగాలు లేవని, నోటిఫికేషన్ లేవని ,పేపర్లో లీకేజీలు తప్ప ,ఈ రాష్ట్రంలో యువతకు మిగిలింది ఏమీ లేదని తెలిపారు, మేధావులపై ఉప చట్టాలు ప్రయోగించడం ,ఎన్కౌంటర్లు చేయడం ,తప్పుడు కేసులు పెట్టడం , నిర్బంధాల గురి చేయటం పరిపాటిగా మారిందని తెలిపారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పేరు తోటి విస్తృతంగా ప్రచారాలు చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాతంగి రామస్వామి తాళ్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఇంటి వద్దనే ఓటు వేసే విధానాన్ని ప్రారంభించిన రిటర్నింగ్ అధికారి అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్



**వైరా, నవంబర్ 20 ( మనం న్యూస్):** నియోజకవర్గంలోని వైరా, కొనిజర్ల, ఏనుకూరు, జూలూరుపాడు,కారేపల్లి ఐదు మండలాల్లో 230 మంది దివ్యాంగులను ఎన్నికల అధికారులు గుర్తించారు ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు 50 మంది పోలింగ్ ఆఫీసర్లు పోలీస్ సిబ్బందిని రిటర్నింగ్ అధికారి నియమించారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి వెళ్లి దివ్యాంగులతో ఓటింగ్ చేయించేందుకు పోలింగ్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి ఎన్నికల సామాగ్రిని అందజేశారు. వైరాలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మొట్టమొదటి ఓటును దివ్యాంగుడు షేక్ ఇబ్రహీం కుటుంబ సభ్యుల సహకారంతో ఓటును వినియోగించుకున్నాడు. ఈ కార్యక్రమంలో పోలింగ్ ఏజెంట్లు ఎన్నికల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రేయిన్ మార్కెట్ నీ తరలించాలని కుట్ర తరలింపును అడ్డుకొని పోరాడిన సీపీఎంకి ఓటేయండి

**–సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ పిలుపు**

**ఖమ్మం, నవంబర్ 20(మనం న్యూస్):** ఖమ్మం గ్రేయిన్ మార్కెట్ నీ తరలించాలని కుట్రలు చేసిన చరిత్ర బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులదని, మార్కెట్ తరలింపును అడ్డుకొని పోరాడిన సీపీఎంకి ఓటేయండనీ సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ తెలిపారు. సీపీఎం అభ్యర్థి యర్రా.శ్రీకాంత్ విజయనీ కాంక్షిస్తూ స్థానిక ఖమ్మం త్రి టౌన్ లో సీపీఎం త్రి టౌన్ కమిటీ అధ్వర్యంలో గాంధీ చౌక్ లో వ్యాపార,కార్మికులలో షాప్ టూ షాప్ తిరుగుతూ యర్రా.శ్రీకాంత్ గారు ఓటుని అభ్యర్థిస్తు విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా గాంధీ చౌక్ సెంటర్ లో సీపీఎం త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని,వారు ఎప్పుడైన కార్మికుల,ప్రజా సమస్యలపై పోరాడేరా అన్ని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల, ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం పార్టీకి నాకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.నేను గత 35 సంవత్సరాల ంగా కార్మిక ఉద్యమంలో వారి సమస్యలపై పోరాడుతూ,ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.గత నలభై ఐదు సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీలో ఉంటూనే అనేక పోరాటాలు ప్రజల సమస్యల కోసం కృషి చేశానని,అనేక నిర్బంధాలు,కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు.ఖమ్మం గ్రేయిన్ మార్కెట్ నీ తరలించాలని కుట్రలు చేసిన చరిత్ర బి.ఆర్.యస్,కాంగ్రెస్ అభ్యర్థులది అన్ని,మార్కెట్ తరలింపును అడ్డుకొని పోరాడిన సీపీఎంకి నాకు ఓటేయండనీ,అందుకనే ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నానని,నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా కార్మికుల,ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతానని,కావున మీరందరూ నాకు ఓట్లు వేసి గెలిపించలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా.శ్రీనివాసరావు,బండారు.రమేష్,తుడుం




.ప్రవీణ్,త్రి టౌన్ నాయకులు వాజినేపల్లి.శ్రీనివాసరావు,బండారు.యాకయ్య ,35 వా డివిజన్ కార్పొరేటర్ వేల్లంపల్లి.వెంకట్రావు,బండారు.వీరబాబు,పత్తి పాక.నాగ సులోచన,మహమ్మద్.ఖాసిం, శీలం.వీరబాబు, షేక్.మస్తాన్,బి.చౌదరి,అలివేలు,భూక్య.సుభద్ర,రంగు.హనుమంత చారి,సోమవపూ సుధీర్,సారంగి.పాపారావు, చీకటిమల.శ్రీను, గబ్బెటి.పుల్లయ్య ,వేల్పుల.నాగేశ్వరావు,కందుల.శ్రీధర్,పాశం.సత్యనారాయణ,నాంఖని నరసింహారావు,హెచ్.పీరయ్య,మేకల.మల్లికారజ్జన్,పాశం.సైదమ్మ,షేక్.అమీనా,బండారు.సునీత,నల్లమాస.వీరస్వామి,అక్కెనపల్లి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# మధ్యవర్తులు లేని ఎమ్మెల్యేని...!

నా చరిత్ర మీ ముందుంది...
నా భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది
ప్రజా సమస్యలపై పరామర్శలు మొదలుపెట్టిందే నేను
బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర



**కల్లూరు, నవంబర్ 20(మనం న్యూస్)**: గత15సంవత్సరాల నుండి ప్రజలు నన్ను కలవాలంటే మధ్యవర్తులు అవసరం లేకుండానే సామాన్య కార్యకర్త నుండి ముఖ్య నాయకులు వరకు ప్రతి ఒక్కరూ నన్ను కలుసుకుంటున్నారని,ఒకప్పుడు ఒక ఎమ్మెల్యే ని కలవాలంటే ముఖ్య నాయకుల ద్వారానో, లేదంటే ఎమ్మెల్యేకి దగ్గరగా ఉండే వ్యక్తులతోనూ మాట్లాడి మీ సమస్యలు చెప్పుకునే పరిస్థితి. కానీ నేను మీ మధ్యనే ఉంటూ సామాన్య ప్రజలు ఫోన్ చేసి నా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తున్న ఎమ్మెల్యేనని ప్రజలకు, నాకు మధ్య మధ్యవర్తులు అవసరం లేదని మండలంలోని ప్రచారంలో భాగంగా సత్తుపల్లి బి ఆర్ ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శాంతినగర్, అంబేద్కర్ నగర్, గోపాలకుంట,గోపాలదేవబోయినపల్లి, వాచ్యానాయక్ తండా, చెన్నూరు, పెద్దకోరుకోండి, చిన్నకోరుకోండి గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ కార్యకర్తకి ఆపద వచ్చిన, ప్రజలకు కష్టం వచ్చినా విషయం తెలియగానే వెంటనే స్పందించి వారిని పరామర్శించి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానని అన్నారు. ప్రజలను పరామర్శించడం నాయకులకు అలవాటు చేసిందే నేనునని అన్నారు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకులు వచ్చి ప్రజలను కల్లబొల్లి మాటలతో మధ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో స్థానిక నాయకత్వానికి, సార్వత్రిక ఎన్నికలకు సంబంధం లేదని గ్రామాల్లో జరిగే వ్యక్తిగత విషయాలను పరిగణలోకి తీసుకోకుండా అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి మీ కళ్ళముందే కనబడుతుందని, గత 15 సంవత్సరాలుగా నా చరిత్ర ఏంటో మీకు తెలుసని అన్నారు. నా చరిత్ర మీ ముందు ఉంది. నా భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని నా భవిష్యత్తుకు భరోసాగా నేను చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని అన్నారు.11సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు.10సంవత్సరాలలోకేసీఆర్ చేసిన అభివృద్ధి దేశానికే ఆదర్శం అన్నారు. తెలుగుదేశం లో చివరివరకు ఉంది కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారనని నాలుగున్నర సంవత్సరాల కాలంలో 1000 కోట్ల అభివృద్ధిని చేశానని అన్నారు.మీ నాయకుడిగా, మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించి నన్ను గెలిపిస్తే సత్తుపల్లి నియోజకవర్గాన్ని కేసీఆర్ సహాయ సహకారాలతో మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. మీ అమూల్యమైన ఓటు ముద్రను కారు గుర్తుపై వేసి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని, నియోజకవర్గంలో నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు. సండ్ర గెలుపు కోసం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, కొండూరు సుధాకర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు పాలేపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ లక్కినేని రఘు, సర్పంచ్ లు ,ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ కావ్యాచంద్ యాలముడికి పురస్కారం...
## సత్కరించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్...
## నెల నెల వెన్నెల సాంస్కృతిక కార్యక్రమంలో డాక్టర్ కావ్య చంద్రకు ప్రశంసల వెల్లువ



**ఖమ్మం, నవంబర్ 20(మనం న్యూస్):** మధుమేహం, ఎండోక్రైనాలజి, థైరాయిడ్,జనరల్ మెడిసిన్,స్త్రీల సమస్యలుపలు వైద్యవిభాగాలలో విశేషసేవలుఅందిస్తూ.. అనేక పురస్కారాలు పొందిన ఏకైక తొలి మహిళా వైద్యురాలిగా రాణిస్తున్న...కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సీఈవో డాక్టర్ కావ్యాచంద్ యాలముడికి ప్రశంసలు వెల్లువ వెల్లువెత్తాయి. ఆదివారం రాత్రి ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నెల నెల వెన్నెల సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. అదే వేదికపై ప్రముఖ వైద్యురాలు,కావ్య హాస్పిటల్స్ ఖమ్మం సీఈవో డాక్టర్ కావ్యా చంద్ యాలముడిని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు... ఖమ్మంకళాపరిషత్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డాక్టర్ నాగబత్తిని రవి, వేల్పుల విజేత, నెల నెల వెన్నెల కార్యక్రమ నిర్వాహకులు సుబ్రమణ్య కుమార్, జగన్ మోహన్ రావు, కావ్య హాస్పిటల్ చైర్మన్ రవీందర్ యాలముడి, ప్రసూన పారుపల్లి హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ వెంటే మేము సైతం

**– ముక్తకంఠంతో కమలాపురం ఎన్నారైలు**



**కారేపల్లి రూరల్, నవంబర్20 (మనం న్యూస్):** కాంగ్రెస్ వెంటే మేము సైతం అని సింగరేణి మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన ఎన్నారైలు అన్నారు. కొత్త కమలాపురం గ్రామానికి చెందిన యువత సుమారు 30 మంది ఉద్యోగ రీత్యా వివిధ దేశాలలో స్థిరపడ్డారు. అందులో రేపాల సతీష్, వడ్డే ఉదయ్ కుమార్, వడ్డే సంపత్ లతో పాటు 30 మంది యువత స్వగ్రామానికి చేరుకొని వారి గ్రామం తో పాటు నియోజకవర్గంలోకాంగ్రెస్ పార్టీ గెలుపునకు కొరకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు అర్హులకు కాకుండా అనరులైన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాత్రమే చెందుతున్నాయి. ఎవరు డబ్బులు ఇస్తే వాళ్లకు మాత్రమే ఆ పథకాలు చేరుతున్నాయి. రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరుద్యోగులు అధికమై ఆత్మహత్యలకు పాటుపడుతున్నారు. ఏదైనా ఉద్యోగ నోటిఫికేషన్ ప్రభుత్వం ఏస్తే అందులో ఉన్న లుసుకులతో నోటిఫికేషన్ కోర్టులలో పడి అక్కడే ఆ గిపోతున్నాయి అందువల్ల నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుంది. కెసిఆర్ మాటల గారడీ తప్ప అభివృద్ధి గారడి లేదని అందుకు మీమందరం ఏకమై మా వంతు కృషిగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నామని వారి పేర్కొన్నారు.

## 8వ వార్డులో బీఆర్ఎస్ నేతల ప్రచారం



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 20 ( మనం న్యూస్ ) :** సత్తుపల్లి ఎన్టీఆర్ నగర్ 8వార్డు లో సత్తుపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం గడపగడపకు వెళ్లి గ్రామస్తులను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకట వీరయ్యని గెలిపించాలని, ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ చాంద్ పాషా బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఏం పని చేయలేదంటున్న ఎదవ

బొడ్రాయి సెంటర్లో కూర్చుందాం రా...
సొల్లు రెడ్డి... ఇకనైనా సొల్లు మాటలు మానుకో...
లేకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు.
టిఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి హెచ్చరిక



**నేలకొండపల్లి, నవంబర్ 20(మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గంలో ఏం పని చేయలేదంటున్న ఎదవ... నీకు నచ్చిన గ్రామంలో నడిబొడ్డు బొడ్రాయి సెంటర్ వద్ద కూర్చుందాం చర్చిద్దాం రా అంటూ టిఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సవాల్ విసిరారు. సోమవారం మండలంలోని అప్పలనరసింహపురం, కొంగర కట్టుకాచారం, బుద్ధారం, రాయిగూడెం, చెరువుమాదారం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర విమర్శలు చేశారు. నువ్వు గతంలో ఎంపీగా ఉండి, ఎన్ని నిధుల తెచ్చావో చెప్పు, నేను ఎమ్మెల్యేగా ఉండి ఎన్ని నిధులు తెచ్చానో చూపిస్తా అంటూ విరుచు కుపడ్డారు. సొల్లు రెడ్డి... నీ సొల్లు మాటలు మాట్లాడకు.. నీ ఒళ్ళు దెగ్గర పెట్టుకొని మాట్లాడు బిడ్డ.. నా జనాన్ని కొనడం నీతరం కాదు. నీ తాతల తండ్రుల తరం కూడా కాదు. నువ్వు ఇలాగే సొల్లు మాటలు వ ట్లాడి తే జనమే నిన్ను చెప్పులతో కొడతారన్నారు. నా జనానికి ఏం కావాలో నాకు తెలుసు, నాకు ఏం కావాలో నా జనానికి తెలుసు నీకు తగిన చెబుతారన్నారు. ప్రభుత్వ పథకాలు తాను వ్యక్తిగతంగా ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలను వివరించారు మండుటెండను సైతం లెక్కచేయకుండా గ్రామానికి విచ్చేసిన నాకు ఘన స్వాగతం పలికిన నా ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ పార్టీల నుండి పలు కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని మంగ్రాజుపల్లి గ్రామానికి చెందిన ప్రభంజనపదం రిపోర్టర్ తోళ్ల బుచ్చాలు సోమవారం అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న కందాల ఉపేందర్ రెడ్డి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, గండు సతీష్, సొసైటీ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ అనగాని నరసింహారావు, నంబూరి సత్యనారాయణ, రాయపూడి నవీన్, శీలం వెంకటలక్ష్మి, వాసు, పఠానపు నాగేశ్వరరావు, యాతాకుల భాస్కర్, గొలుసు రవి, బచ్చలకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో పలువురు చేరిక



**ఖమ్మం రూరల్, నవంబర్ 20(మనం న్యూస్):** మండలంలోని రేగుల తండాకు చెందిన పలు బీఆర్ ఎస్ కుటుంబాల వారు ఆ పార్టీని వీడి సోమవారం కాంగ్రెస్లో చేరారు. ఖమ్మం రూరల్ సాయి గణేష్ నగర్ లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. శీనన్న భారీ మెజారిటీ కోసం అంతా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్లో చేరిన వారిలో దరావత్ బాబు, గుగులోత్ రామ్మూర్తి, బానోత్ శ్రీను, వాలు బానోతు తదితర కుటుంబాల వారు ఉన్నారు.

## పొంగులేటికి స్వతంత్ర అభ్యర్థి నెల్లూరి మద్దతు

**ఖమ్మం, నవంబర్ 20(మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఆ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి నెల్లూరి అచ్యుత రావు మద్దతు ప్రకటించారు. తనకు వేసే ఓట్లను తనకు కాకుండా హస్తం గుర్తుకు వేసి కాంగ్రెస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తిరుమలాయపాలెంలో సోమవారం నిర్వహించిన పొంగులేటి ఎన్నికల ప్రచార సభలో పాల్గొని అచ్యుత రావు మద్దతు తెలిపారు.

## మహిళా డిగ్రీ కాలేజీలో మహీంద్రా ప్రైడ్ ట్రైనింగ్ ప్రారంభం




**ఖమ్మం, నవంబర్ 20(మనం న్యూస్):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం నందు టిఎస్ కేసీ టాస్క్ ఆధ్వర్యంలో సోమవారం మహేంద్ర ప్రైడ్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. పద్మావతి హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహీంద్రా ప్రైడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరమని, ఆరు రోజులపాటు జరిగే ఈ ట్రైనింగ్ లో ఇంటర్వ్యూ స్కిల్స్, ప్రజెంటేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్స్పై శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఓ మోజీ, టి.ఎస్.కే.సి కోఆర్డినేటర్ కే. నరసింహారావు, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ రాకేష్ , సిహెచ్. కవిత అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థి రామ సహాయం మాధవరెడ్డికి అపూర్వ స్వాగతం



**తిరుమలాయపాలెం, నవంబర్ 20(మనం న్యూస్):** మండల పరిధిలోని పడమటి తండా హైదర్ సాయి పేట పాతర్లపాడు గోల్ తండా ఆయా గ్రామాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ సహాయం మాధవ రెడ్డికి ఆయా గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ తమ కుటుంబం గతంలో నుండి నేటి వరకు ప్రజల వెంటే ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు. ప్రజల అభ్యున్నతి కోసం తమ అత్తమామలు సంపాదించిన 11 ఎకరాలు భూమి కోల్పోయామని, తాను సర్పంచిగా ఉన్నప్పటి నుండి నేటి వరకు పాలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలు ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల వివరించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు టికెట్ ఇవ్వలేదన్నారు. అందుకే ప్రజా సమస్యలను తీర్చేందుకు ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కొండ గుర్తుకు ప్రజలందరూ అత్యధిక ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రామ సహాయం డాక్టర్ వైష్ణవి, రామ సహాయం రంగనాథరెడ్డి, మధుసూదన్ రెడ్డి ,శంకర్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టా రాగమయి ప్రచారం



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 20 ( మనం న్యూస్ ) :** పెనుబల్లి లింగగూడెం గ్రామంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సతీమణి సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం, తెలుగుదేశం పార్టీ అభిమానులతో కలిసి నిర్వహించారు....డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ని ప్రజలందరు ఆశీర్వాదించాలి అని కోరుతూ, అఖండ మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ ని సత్తుపల్లి నియోజకవర్గం లో గెలిపించాలి అని పేరు,పేరు నా కోరుతూ, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు...పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు,తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## సండ్ర గెలుపుకై ఆయన సతీమణి మహాలక్ష్మి ఇంటింటా ప్రచారం



**సత్తుపల్లి నవంబర్ 20(మనం న్యూస్):** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డు తో పాటు 226 వ, బూత్ లో సండ్ర సతీమణి మహాలక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,సత్తుపల్లి నియోజకవర్గం లో రాజకీయాలకు అతీతంగా అందరికి సంపూర్ణంగా ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళితబంధు ఇచ్చే విధంగా ఎమ్మెల్యే సండ్ర కృషి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు 30వ తారీకు జరుగు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు , బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ రఫీ , అంకం రాజు, మాధురి మధు, కాసిం సహాబ్, రమేష్, చిన్నం శెట్టి రాజలక్ష్మి, కొనేరి నాని,పసల నరేంద్ర, అమరవరపు కృష్ణయ్య , కార్యకర్తలు,యూత్ పాల్గొన్నారు,....

## తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం



**నేలకొండపల్లి, నవంబర్ 20(మనం న్యూస్):** పాలేరు అసెంబ్లీ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని ముజ్జుగూడెం, అనాసాగరం, నాచేపల్లి, అమ్మగూడెం, కోనాయిగూడెం, గ్రామాలలో పార్టీ గ్రామ శాఖ ఆధర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తమ్మినేని ఎన్నికల కరపత్రాన్ని పంపిణీ చేస్తూ తమ్మినేని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, కోరట్లగూడెం జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టజీవుల కోసం పోరాడే తమ్మినేని గెలిపించడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. గత పదేళ్లుగా చట్టసభలలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లేకపోవడంతో పేదల సమస్యలపై చర్చించే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి తమ్మినేనికి ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఎడ్ల తిరుపతిరావు, శివరాజు, మండడి కోదండ రామారావు నున్న మధుసూదన్, బొడ్డు మధు, కూరపాటి ప్రసాద్, శాఖ కార్యదర్శి అడపాల రమణ, పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి నాగేశ్వరరావు, నరసయ్య, సంపత్, నాగేశ్వరరావు, బోయినపల్లి కొండలు, పార్టీ సీనియర్ నాయకులు వీరన్న, రామారావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## సండ్ర తనయుడు భార్గవ్ విస్త్రత ప్రచారం



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 20 ( మనం న్యూస్):** సదాశివునిపాలెం లో సండ్ర తనయ సండ్ర భార్గవ్ ఇంటింటికి తిరిగి ఓట్లు ను అభ్యర్థించారు. సండ్ర వెంకట వీరయ్య ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుంబురు సరస్వతి దామోదర్ రెడ్డి, కాలనేని వెంకటేశ్వరరావు, మందపాటి సూరప్రకాష్ రెడ్డి, జంజునూరి శివ కృష్ణ, పర్స కృష్ణ, మామిళ్ళ వెంకటేశ్వరరావు, సాదు సాంబశివరావు, మరీదు శివ, కందుకూరు కృష్ణయ్య, రంజిత్ సింగ్, ఆళ్ళ వాసు , చీకటి సత్యం , ఆళ్ళ రమేష్, జంగం కృష్ణ, కర్నాటి భద్రం, సగ్గుర్తి చిన్న వెంకటేష్, గద్దల వెంకటేష్, కోట రాజేష్, ముసిపట్ల సాంబు, రామకృష్ణ, అన్నపురెడ్డి చిట్టీ బాబు, అన్నపురెడ్డి సత్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి,సాకి శ్రీనివాసరావు, సాకి కొండలు, చింతల రవి, తుకడుద్ది మరేశ్వరరావు, బోలుసుపాటి పుల్లారావు, కందుకూరు రమేష్, కిష్టా శివప్రసాద్, కిన్నెర కొర్రయ్య, యువ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా .. ఒకరు మృతి

**కల్లూరు, నవంబర్ 20( మనం న్యూస్):** మండల కేంద్రంలోని యన్‌యస్‌పి రింగ్ సెంటర్ వద్ద ప్రమాదవశత్తూ ఆటో బోల్తా పడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం.. మండలంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన వాడపల్లి జోజి, కోడె దాసు, నాని, కాల రవి, దాసరి సీతారాములు ఆటోలో తిరువూరు నుండి కల్లూరు వస్తుండగా ప్రమాదవశత్తు యన్‌యస్‌పి రింగ్ సెంటర్ వద్ద ఆటో బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వాడపల్లి జోజి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటో డ్రైవర్ కొత్తపల్లి సీతారాములకు,కోడె దాసుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించారు. మృతి చెందిన వాడపల్లి జోజి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు . మృతుడికి భార్య ,కూతురు ఉన్నారు. వాడపల్లి జోజి మృతితో అంబేద్కర్ నగర్ లో విషాదచాయలు అలుముకున్నాయి.



## బీఆర్ఎస్ లో 80 కుటుంబాలు చేరిక

**వైరా, నవంబర్ 20(మనం న్యూస్):** వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో సోమవారం 80 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో జయమ్మ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, కొణిజర్ల ఆటో స్టాండ్ సంబంధించిన 60 కుటుంబాలు బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేసీఆర్ సంక్షేమాన్ని వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసే నన్ను గెలిపించాలని ప్రతి ఇంట కేసీఆర్ సంక్షేమ పథకాలు వివరించాలని తెలిపారు.అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేశారు.పార్టీ లోకి వచ్చిన వారికి అండగా ఉంటా అన్నారు. ఈ కార్యక్రమంలో



పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయలు కల్పించాలి

### సోమవరం ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్



**వైరా, నవంబర్ 20(మనం న్యూస్):** పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి సోమవారం వైరా పట్టణం 11వ వార్డు సోమవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాలలను సందర్శించి, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలను పెయింటింగ్ వేయించాలని, టాయిలెట్ రన్నింగ్ వాటర్ తో ఉండాలని అన్నారు. ర్యాంప్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా వైరా రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, వైరా తహసీల్దార్ శ్రీనివాస్, మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కందాళ కారును తనిఖీ చేసిన పోలీసులు



**నేలకొండపల్లి, నవంబర్ 20(మనం న్యూస్):** పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వాహనాన్ని, ప్రచార రథాన్ని ఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అప్పలనర్సింహాపురం, కొంగర క్రాస్ రోడ్డు నందు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు,ప్రచారరథంను ఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీలకు సహకరించినందుకు కందాళ కు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ ప్రకటనపై సండ్ర హర్షం

**సత్తుపల్లి నవంబర్ 20(మనం న్యూస్):** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి స్కిల్ స్కాం కి సంబంధించి హైకోర్టు రెగ్యూలర్ బెయిల్ మంజూరుపై సత్తుపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హర్షం వ్యక్తం చేశారు.. రాజకీయాల్లో ఎలాంటి మచ్చలేకుండా సుపరిపాలన అందించిన చంద్రబాబు కి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు తప్పుడు కేసులు బనాయించడం మంచిది కాదన్నారు. తాజా నిర్ణయం శుభపరిణామం అని, ఆయన నిర్దోషిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కందాళ విజయాన్ని కాంక్షిస్తూ సర్పంచ్ యాతాకుల లక్ష్మి పూజలు



**నేలకొండపల్లి, నవంబర్ 20 (మనం న్యూస్):** పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సదాశివపురంలో సర్పంచ్ యాతాకుల లక్ష్మి చర్చిలో ప్రార్ధనలు చేశారు. బొడ్రాయి దగ్గర పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులందరూ ప్రచారంలో పాల్గొన్నారు.

## పినపాక లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం



**బూర్గంపహాడ్, నవంబర్ 20 (మనంన్యూస్) :** కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలైన మహాలక్ష్మి రైతు భరోసా గృహజ్యోతి ఇందిరమ్మ ఇండ్లు యువ వికాసం చేయూత లాంటి అభివృద్ధి-సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తూ....సిపిఐ-టీజేఎస్-టీడీపీ.. బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపే లక్ష్యంగా నేడు బూర్గంపహాడ్ మండలంలో గాంధీ నగర్, ఒడియ క్యాంపు, సాయిబాబా టెంపుల్ ఏరియా, రాజీవ్ నగర్, భాస్కర్ నగర్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ఐఎన్టీయూసీ నాయకులు కాంగ్రెస్ శ్రేణుల సమన్వయంతో విస్తృత ప్రచారానికి శ్రీకారంచుట్టిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

### .కొత్తగూడెం నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకట్రావు



**పాల్వంచ టౌన్, నవంబర్ 20 (మనం న్యూస్) :** సోమవారం రోజు ఉదయం ఎనిమిది గంటలకు కేటీపీఎస్ గేటు ముందు ప్రశాంత్ కాలనీ. వెంగళరావు కాలనీ. రామ్ నగర్ 8వ వార్డు వార్డుల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ జలగం వెంకట్రావు. వెంగళరావు కాలనీలో ని స్థానిక సమస్యల గురించి మహిళలు వెంకట్రావు దృష్టికి తీసుకురావడం జరిగింది జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి జలగం మాట్లాడుతూ ఏటి బేస్ ఉన్న ప్లాంట్ ని తొలగించడంతో కార్మికులు జిల్లా చెదిరి ఇతర ప్రాంతాల్లో పనులు చేసుకోవడం జరుగుతుంది నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానికులు స్థానికంగా ఉపాధి దొరికే అవకాశాలు ఉన్నాయి భవిష్యత్తులో నేను అసంఘటిత సంఘటిత కార్మికులకు స్థానికంగా ఉపాధి కల్పించే పనులు చేస్తానని. విద్యా వైద్యం పై దృష్టి పెడతానని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు . ప్రజలు సింహం గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు .. కార్యక్రమాల అనంతరం. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింత వెంకట్రావు నివాసానికి జలగం వెంకట్రావు వెళ్లి గెలుపే లక్ష్యంగా అందరు కలిసి పనిచేయాలని కోరారు.

## మండల కేంద్రంలో బిజెపి విస్తృత ప్రచారం



**బూర్గంపహాడ్, నవంబర్ 20 (మనంన్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీ బలపరిచిన పినపాక అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పోడియం బాలరాజు గెలుపు కోసం కృషి చేస్తూ బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సంజీవరెడ్డి పాలెం నుండి గౌతపురం కాలనీ బూర్గంపహాడ్ సెంటర్ వరకు ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజలను కలుస్తూ కేంద్ర ప్రభుత్వం బిజెపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ బిజెపి పార్టీ కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి పోడియం బాలరాజు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ఇంటింటి తిరుగుతూ ప్రచారం చేస్తున్న బూర్గంపహాడ్ మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కోడె బోయిన రవి పటేల్ మహిళా కార్యకర్తలు కృష్ణవేణి అలేఖ్య పావని మానస మమత అశ్విని సుమ విమల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి కేరళ మోడల్ ప్రజా పరిపాలన కావాలి

### ఆ నలుగురు తెలంగాణను పాలిస్తున్నారు

### భద్రాచలం కు తీవ్ర అన్యాయం చేసింది బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ లే

### పత్రికా సమావేశంలో సిపిఎం పోలిట్ బ్యూరో, మాజీ రాజ్యసభ సభ్యులు విజయ రాఘవన్, కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ ల ఉద్ఘాటన




**భద్రాచలం, నవంబరు 20 (మనం న్యూస్) :** విద్య, వైద్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా పరిపాలన అందిస్తున్న కేరళ మోడల్ దేశానికి ఆదర్శమని, దేశానికి కేరళ మోడల్ పాలన కావాలని, నేడు సమాజంలో రాజకీయ విలువలు నశిస్తున్నాయని, విలువలతో కూడిన రాజకీయాలు కావాలని, అసమర్థులు అవకాశవాదులను ఓడించి భద్రాచలం నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు కేరళ లెఫ్ట్ గవర్నమెంట్ చైర్మన్ కామ్రేడ్ విజయ్ రాఘవన్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ లు ప్రజలను కొరారు. ఆ నలుగురు (కెసిఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు) తెలంగాణను పాలిస్తున్నారని విమర్శించారు. భద్రాచలం కు తీవ్ర అన్యాయం చేసిన బిఆర్ఎస్ కి ఓట్లు అడిగే అరత లేదని అన్నారు. ఐదు గ్రామపంచాయతీలు తెచ్చే దమ్ము బి ఆర్ ఎస్ కు లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ భద్రాచలం కు ఎందుకు రావటం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కేటీఆర్ భద్రాచలం పర్యటన అహంభావపూరితంగా ఉందని, భద్రాచలం ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తావన కూడా చేయకపోవడం దారుణమని అన్నారు. పోలవరం ముంపు, 5 పంచాయితీలు సమస్య ప్రస్తావనే లేదని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ ను ప్రజలు తిరస్కరిస్తారు అని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఏం చేశాడని? ఏ కోలమానంతో ఓట్లు అడుగుతారు అన్నారు. పోడుభూమి, ఉపాధి, తునికాకు బోనస్ పై వీరయ్య ఏనాడైనా మాట్లాడాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులు స్పాన్సర్ క్యాండిడేట్లేనని అన్నారు. భద్రాచలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. అత్యంత సౌకర్యవంతమైన, ప్రశాంతమైన ప్రాంతం భద్రాచలం అని అందుకు సిపిఎం అనేక త్యాగాలు చేసిందని అన్నారు. భద్రాచలం అభివృద్ధి కావాలంటే పోరాడేవారు కావాలని, కామ్రేడ్ కారం పుల్లయ్య గెలిస్తే భద్రాచలం ఔన్నత్యాన్ని కాపాడతామని, ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతామని, గిరిజనేతర ప్రజల హక్కులను కాపాడతామని అన్నారు. సిపిఎం గిరిజన, గిరిజనేతర ప్రజల ఐక్యతను ముందుకు తీసుకుపోతుందని అన్నారు. రాష్ట్రంలో సిపిఎం గెలిచే మొదటి సీటు భద్రాచలం మని అన్నారు. నియోజకవర్గంలో సిపిఎం కేంద్ర నాయకుల పర్యటన. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు. సిపిఎం భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి కారం పుల్లయ్య విజయం కోరుతూ నవంబర్ 25 న త్రిపుర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ వాజేడు మండలం, భద్రాచలం పట్టణం లలో పర్యటించ నున్నారని, నవంబర్ 27 న సిపిఎం సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యురాలు కామ్రేడ్ బృందా కారత్, సి పి ఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ లు చర్ల దుమ్ముగూడెం మండలాలలో జరిగే ప్రచార సభలో పాల్గొంటారని సిపిఎం భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి. సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులను అవమానించడం దుర్మార్గమైన చర్య

### పాత్రికేయులపై ఎమ్మెల్సీ వైఖరినీ ప్రతి ఒక్కరూ ఖండించాలి

### సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య



**భద్రాచలం, నవంబర్ 20 ( మనం న్యూస్) :** సమాజంలో జరిగే మంచి చెడులను ప్రజలకు చేరవేర్చడంతో పాటు ప్రజలకి ప్రభుత్వాలకి మధ్యలో వారధిగా పనిచేస్తున్నటువంటి పాత్రికేయులను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ తాత మధు అవమానించడం దుర్మార్గమైన చర్య అని ఎమ్మెల్సీ వైఖరిని సిపిఐఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పాత్రికేయులపై ఎమ్మెల్సీ తాత మధు చూపిస్తున్న వైఖరి బిఆర్ఎస్ పార్టీ అహంకారపూరిత విధానాలకు ప్రత్యక్ష నిదర్శనంఅని అన్నారు. టిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్సీ తాత మధు వైఖరికి నిరసనగా పాత్రికేయులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎం పార్టీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని వారి పక్షాన ఎంతటి పోరాటైనకైనా సిపిఐఎం కలిసి వస్తుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ తాత ముదుతోపాటు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పత్రికా ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు మలపాటి రేణుక సున్నం గంగా బి రమేష్ లు ఉన్నారు.

## వామపక్ష ఎమ్మెల్యేలు లేని అసెంబ్లీ దేవుడు లేని గుడి వంటిది

### - సిపిఎం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు, కేరళ ఎల్డిఎఫ్ చైర్మన్ విజయ రాఘవన్



**పినపాక, నవంబర్ 20 (మనం న్యూస్ ) :** వామపక్ష ఎమ్మెల్యేలు లేని అసెంబ్లీ దేవుడు లేని గుడి వంటిదని సిపిఎం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు, కేరళ ఎల్డిఎఫ్ చైర్మన్ విజయ రాఘవన్ అన్నారు. సోమవారం తెలంగాణ ఎన్నికల పర్యటనలో భాగంగా పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఆగి ఆయన మాట్లాడారు. సిపిఎం పార్టీ పోటీ ఉన్న స్థానాల్లో ప్రజలు పార్టీని ఆదరించాలని కోరారు. సీపీఎం పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని అనుకోవడం లేదని లక్షలాది మంది ప్రజల గుండెల్లో ఎర్రగడ్డ స్థానం పదిలంగా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకై అనేక సమస్యలపై పోరాటం కొనసాగించిన చరిత్ర కేవలం సిపిఎం పార్టీకే ఉందన్నారు. వామపక్ష పార్టీలు లేని తెలంగాణ అసెంబ్లీని ప్రజలు చూశారని అమ్ముడు పోని నిజమైన నాయకులు సీపీఎం పార్టీ నాయకులన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కామ్రెడ్లకు విలువ ఇవ్వలేదని వారితో కలిసి వెళ్లేది లేదన్నారు. ప్రజల గొంతును అసెంబ్లీలో వినిపించడానికి ఒంటిరిగానే పోటీకి దిగుతున్నట్లుగా తెలియజేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం మత రాజకీయాలను ప్రోత్సహిస్తుందన్నారు. బిజెపి పార్టీ తో ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు తొత్తులుగా వ్యవహరిస్తున్నాయన్నారు. అధికార బీజేపీ విచ్చలవిడి విధానాలను అమలు చేస్తూ లక్షలాది మంది ప్రజల జీవనోపాధిని లాక్కుందని ఆరోపించారు. కేంద్రంలోని అధికార బీజేపీ ప్రభుత్వం రాజకీయ ప్రతీకారం కోసం సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. రాజ్యాంగ నిబంధనలు , ప్రజాస్వామ్య హక్కులను రక్షించడానికి నరేంద్ర మోడీ పాలనను ఓడించడమే ఏకైక మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బొడ వెంకట్, సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న పాల్గొన్నారు.

# కొత్త పరిశ్రమలు తెచ్చి స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

**-బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి యెర్రా కామేష్**

**-817, 727 సర్వే నెంబర్లకు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించి, యాజమాన్య హక్కు కల్పిస్తాం**

**- పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తాం**





**భద్రాద్రి, కొత్తగూడెం నవంబర్ 19 (మనంప్రతినిధి) :** పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం పాల్వంచలోని ఎక్కువ శాతం యువత ఉద్యోగావకాశాల కోసం వలస వెళ్తున్నారని ఇది శోచనీయమని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. మన కొత్తగూడెం మన కామేష్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన పట్టణంలోని వేంకటేశ్వర హిల్స్ కాలనీ,హమాలీ కాలనీ,నెహ్రూ నగర్,కాంట్రాక్టర్స్ కాలనీ, నెహ్రు నగర్, బాపూజీ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాల్వంచలో తెల్లవారుజామునే వెళ్లి విద్యుత్ కళాభారతి వద్ద వ్యాయామం, వాకింగ్ చేస్తున్న వారిని కలిసి తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పాల్వంచ కేటీపీఎస్ ఉద్యోగులను కలిసి వారి మద్దతును కోరారు స్వచ్ఛభారత్ కార్మికులను కలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతి పేరుతో చిన్నచిన్న ప్రాంతాలే అభివృద్ధి బాట పడుతుంటే ఎన్నో ఏళ్ల క్రితం పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణం రోజు రోజుకి కుంచించుకుపోతుందని అన్నారు కొత్తగూడెంలో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని పాల్వంచలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని పాల్వంచ రూరల్ ప్రాంతంలో కిన్నెరసాని ఉందని అన్నారు. వీటన్నిటిని కలుపుకుంటూ నూతన పారిశ్రామిక ప్రగతి కోసం చర్యలు తీసుకుంటే ఎన్నో కొత్త పరిశ్రమలు వచ్చేయమన్నారు ఆ దిశగా గతంలో ఎన్నిక కాబడ్డవారు ప్రస్తుతం ఎన్నికైన వారు ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకొని వెళ్లాలంటే స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు పాల్వంచలో నూతన పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగేలా తప్పకుండా చర్యలు తీసుకొని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు పాల్వంచ పట్టణంలో సర్వేనెంబర్ 817,727 లకు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించి,యాజమాన్య హక్కు కల్పిస్తామని ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. నాలుగుసార్లు గెలిచానని చెప్పుకునే ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్వంచకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. అదేవిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన జలగం సైతం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. విభజిత తెలంగాణ ఏర్పడక ముందు ఎమ్మెల్యేగా ఉన్న కూనంనేని సాంబశివరావు కూడా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఏమాత్రం న్యాయం చేయలేదని ఆ విషయం ప్రజలకు తెలుసునని ఆగ్రహం వ్యక్తం చేశారు వీళ్ళందరూ మళ్ళీ పోటీ చేసేందుకు ఏ ముఖం పట్టుకొని వచ్చారో అర్థం కావడం లేదని అన్నారు. గడిచిన అనేక సంవత్సరాలుగా ప్రజల పక్షాన బీఎస్పి పార్టీ తరపున తాను అనుక్షణం ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండే వారికి అండగా ఉంటారని ఆ రకంగా బీఎస్పీని గెలిపించుకొని తీరుతారని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళ అధ్యక్షురాలు బండి రమణి, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కేతిని కుమారి, కోలా మల్లికా తదితరులు పాల్గొన్నారు.

## సప్లిమెంటరీ ఈవియం ర్యాన్డమైజేషన్ ప్రక్రియ పరిశీలన

**– జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల**



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 20 (మనం ప్రతినిధి) :** సప్లిమెంటరీ ఈవియం ర్యాన్డమైజేషన్ ప్రక్రియను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకు మొదటి విడత కేటాయించిన ఈవిఎంలకు అదనంగా 160 బ్యాలెట్ యూనిట్లు ఎన్నికల సంఘం కేటాయించినట్లు చెప్పారు. బ్యాలెట్ యూనిట్లును గోదాంలో భద్ర పరిచినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సి సి కెమెరాలు పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్, బి ఆర్ ఎస్ నుండి ఎండీ రజాక్ ఇండియాన్ నేషనల్ కాంగ్రెస్ నుండి సంతోష్ కుమార్, ఎలక్షన్ సెల్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

**టి పీసీసీ సభ్యులు... నల్లపు దుర్గాప్రసాద్**



**చర్ల, నవంబర్ 20 (మనం న్యూస్ ) :** నేడు మండల కేంద్రంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం 10 గంటలకు సిఎల్పి నాయకులు భట్టి వికమార్క, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బుధవారం చర్ల బస్టాండ్ సెంటర్లో జరిగే కార్నర్ మీటింగ్ కు హాజరవుతున్నారని, కాబట్టి కాంగ్రెస్ నాయకులు, సీపీఐ నాయకులు, టీడీపీ నాయకులు, టీజెఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్నర్ మీటింగ్ జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి , పుల్లారావు యువజన కాంగ్రెస్ నాయకులు సుందరి సురేష్,తోటమల్ల వరప్రసాద్ తదితరులు కోరారు.

# కంటికి రెప్పలా కాపాడుతా



- సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు
- కూనంనేనికి దళిత సంఘాల మద్దతు
- నా తుది శ్వాస వరకు కొత్తగూడెం అభివృద్ధికి పాటుపడతా
- ప్రజా పోరాటాల గడ్డ కొత్తగూడెం
- ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందజేస్తా

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 20 (మనం ప్రతినిధి) :** సోమవారం నాడు కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్ నందు దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దళిత సంఘాల ప్రతినిధి కూసపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం దళిత వర్గాలు కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, టీజేఎస్, ప్రజాపంతా పార్టీలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు మద్దతు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ అభ్యర్థి సాంబశివరావు మాట్లాడుతూ కొత్తగూడెంలోని దళిత సంఘాలు పోటీలో ఉన్న నాకు మద్దతు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. కొత్తగూడెంలోని ప్రతి దళిత బిడ్డను నా కన్నబిడ్డల ఆదరిస్తారని ఆయన తెలిపారు. గూడెంలోని పేద దళితుల శ్రామిక వర్గం పట్ల ఉద్యమాల్లో పోరాటం చేసిన ఘనత సిపిఐ పార్టీ దేనని అన్నారు. నేడు పోటీలో ఉన్న కొంతమంది నాయకులు అసత్య ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నారని అన్నారు. 20 సంవత్సరాల ఎమ్మెల్యే జీవితంలో గత శాసనసభ్యుడు చేసింది ఏమీ లేదని చెప్పారు. పట్టణ పరిసర ప్రాంతాలలో ఎన్నో కాలనీలను 45 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో నేను నిర్మించినవేన ని ఆయన గుర్తు చేశారు. కొత్తగూడెం పట్టణం చుట్టూ బైపాస్ రోడ్ల నిర్మాణం కోసం నాటి ప్రభుత్వంతో మాట్లాడి నిధులు సమకూర్చానని అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని టూరిస్ట్ హోటల్ సైతం తన హయాంలో మంజూరు అయ్యిందేనని చెప్పారు. 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పాల్వంచలోని ఎన్నో భూములను రిజిస్ట్రేషన్లు కాకుండా ప్రజలను శతవిధాలా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఎంతోమంది సింగరేణి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులకు ఉన్న పెన్షన్, రేషన్ కార్డులను తొలగించారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి అక్షయపాత్ర పేరుతో ఎంతోమంది కార్మికుల పొట్టలు కొట్టారని గుర్తు చేశారు. కొత్తగూడెం పట్టణంలో అంబేద్కర్ భవనం, విగ్రహ ఏర్పాటుకు కృషి చేశానని అన్నారు. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కంకి కొడవలి గుర్తుపై మీ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, దళిత నాయకులు బందెల నరసయ్య, అంతోటి నాగేశ్వరరావు, మంద హనుమంతు, గిడ్ల పరంజ్యోతి, గుండా రమేష్, తుంపురు వీరస్వామి, భూపతి అశోక్, బొంకురి పరమేష్, సలిగంటి శ్రీనివాస్, బత్తుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

### – బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు



**పినపాక, నవంబర్ 20 (మనం న్యూస్ ) :** కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందాయని, అభివృద్ధిని చూసి ఓటేయాలని తెలంగాణ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం పినపాక మండల పరిధిలోని గోవిందాపురం, తోగ్గుడెం, గోపాల్ రావు పేట, పినపాక, గడ్డంపల్లి, నారాయణపురం, బోటి గూడెం, బందగిరి నగరం,మడతన కుంట,సీతంపేట, ఉప్పాక, పెంటన్నగూడెం, బొమ్మరాసు పల్లి, ఏడుళ్ల బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, పాత రెడ్డిపాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిరపాక నియోజకవర్గం సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా దళిత బంధు పైలట్ ప్రాజెక్టుగా స్వీకరించి ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు అందజేస్తామని తెలియజేశారు. బీసీ వర్గాలకు సైతం బీసీ బందు ప్రవేశపెట్టిన ఘనత కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పుట్టిన దగ్గర నుండి చివరి దశ వరకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి అందించిన ఘనత, రైతులను గుర్తించి ఉచిత కరెంట్, రైతుబంధు, పంటకు మద్దతు ధర బిఆర్ఎస్ ప్రభుత్వమే ప్రకటించిందన్నారు. మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ ని నమ్మవద్దని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కేసిఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొలిశెట్టి నరసింహారావు, భవాని శంకర్, కొండేరు రాము, కొండేరు నాగభూషణం, రాయల సత్యనారాయణ ,బాబు, బత్తుల వెంకటరెడ్డి, ఐరన్ షాప్ వెంకటేశ్వర రెడ్డి, అత్యధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు సోషల్ మీడియా సభ్యులు క్లాసిక్ గోగు రామకృష్ణ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసిన కేసు లో ముగ్గురికి జైలు శిక్ష

### – జూలూరుపాడు కస్తూర్బా బాలికల పాఠశాల ఎస్ ఓ పద్మజను మోసం చేసిన ఉదంతం



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 20 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మోసం చేశారని జైలు శిక్ష జరిమానా విధిస్తూ మొదటి అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎ. సుచరిత సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2015 జూన్ 12వ తేదీన కారులో ముగ్గురు వ్యక్తులు జూలూరుపాడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోకి ప్రవేశించి, ఇన్వెస్టిగేషన్ బ్యూరో హైదరాబాద్ నుండి వచ్చామని, కార్ లో మరో ఇద్దరున్నారని, రికార్డు చెకింగ్ కి వచ్చామని అకౌంట్స్ చూపించమని ఆడిట్ చేద్దాం అని,రికార్డులు చూసి రికార్డులను అన్ని తప్పులు ఉన్నాయని,తనను బయటకు పిలిచి రిపోర్ట్ పెడితే నీ ఉద్యోగం పోతుందని బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి తను ఆలోచించుకునేలోపు వారి కారులో కొత్తగూడెం తీసుకెళ్లి 10 వేల రూపాయలు ఏటీఎం నుండి డ్రా చేయి తీసుకున్నారు. ఈ విషయం ఎవరికైనా చెప్పితే ఇబ్బందులకు గురిచేస్తామని బెదిరించి వెళ్లిపోయారు. వారిని చుస్తే గుర్తు పట్టగలనని అప్పటి స్పెషల్ ఆఫీసర్ మారేడు పద్మజ జులూరుపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కే నరసింహారావు కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఎస్.ఐ.పి.శ్రీనివాసరావు దర్యాప్తు అనంతరం కామేపల్లి మండల గోవింద్రాల గ్రామానికి చెందిన హక్తుర్ సక్రం, గుగ్లోత్ చంద్రు, సుజాతనగర్ మండలం సీతంపేట బంజరకు చెందిన బానోత్ ప్రశాంత్ ల పై కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. కోర్ట్ లో ఆరుగురు సాక్షులను విచారించారు. పై ముగ్గురి పై నేర%ళి% రుజువు కాగా, రెండు సంవత్సరాల జైలు శిక్ష, ముగ్గురికి చెరి రెండు వేల రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపిఓ విశ్వశాంతి నిర్వహించారు. లైజాన్ %జి%ఆఫీసర్ ఎమ్. హరిగోపాల్ కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ( పిసి) ఉపేందర్ రావు లు సహకరించారు.

## స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసిన.. ఆధార స్వచ్ఛంద సంస్థ..

**కరకగూడెం, నవంబర్ 20 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం వలస ఆదివాసి గ్రామం నీలాద్రిపేట ఎంపీపీస్ పాఠశాల విద్యార్థులకు. నాగార్జున్ శైలజ (హైదరాబాద్ )వారి సహకారం తో ఆధార్ సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు, స్కూల్ బాగ్స్ –21 – నోటుబుక్స్ –76. పెన్స్, పెన్సియల్స్, చాక్ మర్స్, ఏలెజర్స్ పిల్లలకు పంపిణి చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆధార్ సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ మాట్లాడుతూ. పిల్లలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువు కోవాలని, చదువు ఎంతో విలువైనది పిల్లలకు మరియు తల్లీ, దండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధార్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గొగ్గల ఆర్కే దొర స్కూల్ టీచర్ మలకం కుమార్ స్వామి, ,గ్రామ పెద్దలు సోడి మాడారం మడివి, ఆడమయ్య, మడివి.



దేవయ్య,జోగయ్య, ముసకి బీమయ్య పిల్లల తల్లీ దండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంను సన్ స్ట్రోక్ నుండి కాపాడుకుందాం

### – సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు

### – దుర్మార్గపు పాలనను సాగనంపుదాం





**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 20 (మనం ప్రతినిధి) :** ఒక్క సారి అవకాశం ఇవ్వండి, ఇదే నాకు ఆఖరి అవకాశం, మరోసారి ఎన్నికల్లో నిలబడనూ అంటూ ప్రజలకు మాయ మాటలు చెప్పినమ్మించి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఆసన్నమైందని, కొత్తగూడెం నియోజకవర్గాన్ని సన్ స్ట్రోక్ నుండి కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కాంగ్రెస్, సిపిఎం, టిజేఎస్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని ఎన్నికల ప్రచారం సోమవారం చుంచుపల్లి మండల పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్, మేషన్ నగర్ కాలనీ, టూ ఇన్స్, ఫోర్ ఇన్ క్లై , నాగయ్య గడ్డ, చిట్టి రామవరం 14 నెంబర్ , రామవరం తో పాటు పలు ప్రాంతాల్లో సాగింది. ఈసందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి హారతులు పట్టారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గాన్ని గత కొంత కాలంగా అశాంతి రాజ్యమేలుతోందన్నారు. పోడిడీ దారులు, దొంగలు, ద్రోహులు, హంతకులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఈ రాంబధులను తుడిచెట్టే గాలివాన మిత్రపక్షాలు బలపరిచిన సిపిఐ రూపంలో వస్తోందని, వారు కనిచూపు మేరకు కూడా కనిపించకుండా కొట్టుకుపోవడం ఖాయమన్నారు. తమకు రక్షణగా ఉండారనే ఉద్దేశ్యంతోనే ప్రజలు వారి తరుపున ప్రజాప్రతినిధిని ఎన్నుకుంటారని, కానీ ఇక్కడి అందుకు విరుద్ధంగా కంచే చేనును మేసేస్తోందన్నారు. తమ బాధలు వెల్లబోసుకుందామని తలుపు దడితే ఎలాంటి పెను ప్రమాదం వచ్చి పడుతుందో అర్ధం కుటుంబాలు భయంతో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వనమా కుటుంబం ప్రజలను పీడిస్తూనే ఉందని, ఎందరో అమాయకులు బలైపోయారని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ఒంటెద్దు పోకడలతో పాలన సాగిస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, అరాచక మూకల చేతుల్లో నుండి నియోజకవర్గాన్ని రక్షించే వారి వైపు చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఘోరాలు, నేరాలు జరుగుతున్నప్పటికీ ప్రజా రక్షణ పట్టని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుద్దులకే పదవులు కట్టబెట్టే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని, ఆరు గ్యారంటీలు నూటికి నూరు పాళ్లు అమలు చేసి తీరుతారని చెప్పారు. మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచిత రవాణా సదుపాయం, రూ.500 లకే గ్యాస్ సిలెండర్, చదువుకునే పిల్లల కోసం యువవికాసం పేరిట రూ.5 లక్షల విద్యా భరోసా, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వరి పంటకు రూ.500 బోనస్ తో పాటు అనేక పథకాలు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్నారని చెప్పారు. కేంద్రంలోని బిజేపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని, ఒప్పంద రాజకీయాలకు తెరలేపి ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. ఇక్కడ జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజేపి పార్టీ బిఆర్ఎస్ కు బి టీం అని, సీట్లు పోకుండా, పదవులు జారిపోకుండా మోడి సర్కార్ భరోసా ఇస్తోందన్నారు. ఇదే ఒప్పందాన్ని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బిజేపికి సపోర్టు చేస్తోందన్నారు. ప్రాజెక్టుల పేరుతో గులాబీ సర్కార్ వేల కోట్లు పోగేసి ఎన్నికల్లో ఖర్చు చేస్తోందని, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన మూన్నాళ్లకే కుంగిపోయిందంటే ఏ మేరకు అవినీతి రాజ్యమేలిందో తెలుస్తోందన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే బిఆర్ఎస్ తప్పులు చాంతాడంత ఉన్నాయని అన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందని, తిన్న ప్రతీ రూపాయి కక్కించి ప్రజలకు చూపుతుందన్నారు.ప్రజలకు న్యాయం చేయాల్సిన పాలకులు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే దేశం ఆర్ధిక సూచి అధ్వాన్నంగా ఉందని, నిరుద్యోగ సమస్య తీవ్రంగా మారిందని, పేదరికం పెచ్చు మీరుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వీరిని సాగనంపకుంటే భావి భారతదేశ భవిష్యత్ అగమ్యగోచరంగా మారనుందని అన్నారు. మిత్రపక్షాలు బలపరిచిన కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి ఎన్నికల గుర్తు కంకి కొడవలికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూనంనేని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య మునిగడప పద్మ బానోత్ శ్రీను తో పాటు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గ పార్టీలను ఓడించండి



**గుండాల, నవంబర్ 20 (మనం న్యూస్)** : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రోజుకో జెండా పూటకో పార్టీ మార్చి అభివృద్ధి పేరుతో ప్రజల ముందుకు వస్తున్న పాలకవర్గ పార్టీలను ఓడించాలని, ప్రజల కోసం అనునిత్యం ఉద్యమాలు చేసే పినపాక నియోజకవర్గం కు పోటి చేస్తున్న ఈసం కృష్ణ కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల ఎంపీపీ ముక్తిసత్యం, పరిసిక రవి కోరారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలన, 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు వరగబెట్టిందేమీ లేదని, ప్రజలు పోరాడితే తప్ప ప్రజా సమస్యలు పరిష్కారం కావని, పాలకవర్గ పార్టీల మోసపూరిత అబద్ధపు ప్రసారాలు నమ్మవద్దని, ప్రజల కోసం పనిచేసే న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి ఈసం కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పినపాక నియోజకవర్గం అభ్యర్థి ఇసంకృష్ణ, నాయకులు అరేం నరేష్, వజ్జ ఎర్రయ్య, పూణేం నరసయ్య, కల్తి నరసింహారావు, కల్తీ రామ్మూర్తి, తాటి రమేష్, ఇసం రమేష్, ఇసం మల్లయ్య, గొగ్గల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్ పట్ల... చర్లలో టిడిపి ఆనందోత్సవ ర్యాలీ



**చర్ల, నవంబర్ 20 (మనం న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి స్కిల్ డెవలప్మెంట్ కేసులో హైకోర్టు రెగ్యులర్ బెల్ మంజూరు చేయడం పట్ల టిడిపి జిల్లా నాయకులు కొత్తపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో విజయోత్సవాల ర్యాలీ నిర్వహించారు. చర్ల అంబేద్కర్ సెంటర్లోని టిడిపి కార్యాలయం నుంచి మొదలై బస్టాండ్, గాంధీ బొమ్మ సెంటర్, పోలీస్ స్టేషన్ సెంటర్ మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు బెయిల్ ఎలా వచ్చిందో భవిష్యత్తులో కూడా చంద్రబాబు నిర్దోషిగా కేసు నుంచి బయటపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల మండల అధ్యక్షులు ఎడారి సత్యనారాయణ, నల్లూరి మురళి, రేగళ్ల సుధాకర్, ఎడ్ల సత్తిబాబు, గుమ్మడి హరికృష్ణ, దుప్పలిపాటి సత్యనారాయణ, బసిపోయిన నాగేశ్వరరావు, జెట్టి నరసింహమూర్తి, గుడవర్తి వెంకటనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, దేవ భక్తుని రామకృష్ణ (ఆర్కే )చీమకుర్తి వీరభద్రం,తోటమల్ల వరప్రసాద్, గుండెపుడి భాస్కరరావు, సతీష్, తడికల లాలయ్య, కడెం లోహిత్, యలం రమేష్ తదితరులు ర్యాలీలో పాల్గొనడం జరిగింది.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కే సాధ్యం

ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..



**కరకగూడెం, నవంబర్ 20 ( మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గుండాల మండలంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గుండాల మండలంలోని శెట్టిపల్లి , గోరకల మడుగు, చెంబునిగూడెం, వెన్నెల బైలు ,గలబ, గుండాల మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ప్రచార నిర్వహించి ప్రజలను ఓటు వేయవలసిందిగా కోరారు. గుండాల మండల కేంద్రంలోని పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .గుండాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిందని , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్వంత స్థలం కలిగి ఉన్న పేదలకు సొంత ఇల్లు కట్టించేందుకు 5 లక్షల రూపాయల మంజూరు చేస్తుందన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు ప్రతినెల 2500 చెల్లిస్తుందని ,ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇంట్లో చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ సూటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, రైతులకు కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరాకు 15000 పెట్టుబడి సాయం, వ్యవసాయంపై ఆధారపడి వరి పంట పండించే రైతులకు మద్దతు ధర అదనంగా మరో 500 బోనస్ కింద కలిపి చెల్లిస్తుంది అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తుందని అన్నారు. గుండాల మండలంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమేనని రేగా కాంతారావు ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఎమ్మెల్యేగా ,ప్రభుత్వ విప్ గా, పార్టీ అధ్యక్షుడిగా మూడు పదవుల్లో ఉండి కూడా రేగ కాంతారావు అభివృద్ధి చేసింది శూన్యమని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో సొంత డబ్బా కొట్టుకుంటున్నాడని , ప్రజలు త్వరలో రేగా కాంతారావుకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నవంబర్ 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం నాయకులు బట్టు గాంధీ ,గుండాల మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య ,ఈసం పాపారావు ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ఎస్కే ఖదీర్ తెలుగుదేశం పార్టీ పినపాక నియోజకవర్గం సమన్వయకర్త ఇల్లందుల నరసింహులు ,టీజేఏసీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, సిపి ఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, షాహేద్, రాజేష్, చంద్రశేఖర్, ఇస్రారు, వెంకటేశ్వర్లు ,చంటి ,మోహన్, ఈసం రాజబాబు, మోకాళ్ళ శంకర్, పూనెం సమ్మయ్య ,రవి వర్మ ,మోల్కం మధు, మల్లయ్య టిడిపి, సీపీఐ, టీజేఏసీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న గురజాల గోపి

### కండువా కప్పి ఆహ్వానించిన రేగా



**మణుగూరు, నవంబర్ 20 (మనం న్యూస్) :** సంక్షేమ పాలన బిఆర్ఎస్ కే సాధ్యం సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి;అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న బిఆర్ఎస్ మ్యానిఫెస్టో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో; తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మణుగూరు మండల అధ్యక్షులు గురజాల గోపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు, వీరితోపాటు ఇల్లందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోఆర్డినేటర్ అశ్వాపురం ఎంపిటిసి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పోరెడ్డి విజయలక్ష్మి, మణుగూరు ఎస్టీ సెల్ అధ్యక్షులు కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండబాబు లక్ష్మయ్య రవి శేఖర్ కృష్ణవంశీ, బిఆర్ఎస్ పార్టీలో చేరారు, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గడపగడపకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ఆయన అన్నారు, బిఆర్ఎస్ ప్రజల సంక్షేమ ప్రభుత్వం అన్నారు , సీఎం కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రానికి ఒక దిమా అని కొనియాడారు, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నదని అన్నారు, ఎన్నికలలో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కొత్త ఎత్తుగడలు చేస్తున్నదని అన్ని అబద్ధాలు చెబుతున్నది ఆరు గ్యారంటీలు అంటూ మోసం చేస్తున్నదని అన్ని ఫేక్ హామీలే కర్ణాటకలో ఇలాగే వారిని నమ్మితే మోసపోతం అంటూ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఊసరవెల్లిలా రంగులు మార్చే పార్టీ నాయకులను ఓడించండి

విప్లవ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.

న్యూ డెమోక్రసీ నేతల పిలుపు

**ఇల్లందు, నవంబర్ 20 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం పోలవరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇల్లందు మండల న్యూ డెమోక్రసీ ఎన్నికల కన్వీనర్ ధోని నాగేశ్వరరావు జిల్లా నాయకులు చింత ఉదయ్, ముసలి సతీష్, లు పాల్గొని మాట్లాడుతూ ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలోకి మారుతూ ఊసరవెల్లిలా రంగులు జెండాలు మార్చే బూర్జొ పార్టీలను ఓడించి ప్రజల కొరకు ప్రజా సమస్యల కొరకు నిరంతరం పోరాడే విప్లవ పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ ని గెలిపించాలని కోరుతూ ఈనెల 22న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇల్లందు మండలంలోని రామకృష్ణాపురం, ఏడుపుల గూడెం, పోలారం గ్రామాలలో పోస్టర్ ఆవిష్కరణలు ,ర్యాలీలు చేయడం జరిగింది. ఓట్ల కోసం సీట్ల కోసం రంగులు మార్చే నాయకులు రోజు గ్రామాలకు వచ్చి ప్రజలని విచ్చిన్నం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఆ విచ్చిన్నకర శక్తులకు మనం ఆసరా కావద్దని వారు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల కోసం పోరాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధి కోసం గ్రామాలలో ప్రజల సమిష్టి విధానం కోసం ఐక్యత కోసం పోరాడే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులని విప్లవ పార్టీలను గెలిపించాలని వారి పిలుపునిచ్చారు. భూమి భుక్తి విముక్తి కోసం నూతన ప్రజాసామిక విప్లవం కోసం ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను బలి కొన్నారని వారి ఆశయాల సాధనలో నిరంతరం పోరాడాలని వారన్నారు.అమరవీరుల ఆశ సాధనలో పోరాడే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తును గెలిపించాలని వారుకోరారు. ఈనెల 22న ఇల్లందులో గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఉదయం 11 గంటలకు బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని దీనికి ముందుగా కళాబృందాలచే ప్రదర్శనలు, నాటికలు ఉంటాయని ఈ బహిరంగ సభకు భక్తులుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్రకం సభ్యులు ఆవునూరి మధు




వేములపల్లి వెంకట్రామయ్య , సాదినేని వెంకటేశ్వరరావు ,గౌని ఐలయ్య గారు,జడ సీతారామయ్య,గాదే ఝాన్సీ లు పాల్గొని ప్రసంగిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు జోగ కాంతారావు, గొగ్గల రాజు, కల్తీ సీతారాములు, వాంకోడోత్ సరోజ, హర్ష్య,పందిర్లపల్లి వీరన్న, మోడెంవెంకన్న ,రామచంద్రు, రామ్మూర్తి, మల్లేశు, నాగేషు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు....



# హంగూ ఆర్భాటమూ లేకుండా "జలగం" ప్రచారం

**- గెలుపుపై ధీమా**

**- అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలే నన్ను గెలిపిస్తారు**

**- నీతి నిజాయితీ గల పాలన అందించడమే తన సంకల్పం**







**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 20 (మనంప్రతినిధి) :** ఎలాంటి హంగు ఆర్భాటాలకు తావివ్వకుండా తనదైన శైలిలో కొత్తగూడెం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ప్రచారం నిర్వహిస్తున్నారు. నామినేషన్ వేసిన నాటి నుండి ఓ పద్ధతి ప్రకారం తనదైన శైలిలో కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం తన హయాంలో వేగంగా అభివృద్ధి జరిగిందని, యువకుల్లో నైపుణ్యం పెంచేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, రహదారులు, సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ, ఎకో పార్కులు, వంతెనలు ఇలా అన్ని రంగాల్లో తాను చూచి చేసిన అభివృద్ధిని ప్రజలు ఇంకా మరువలేదని, కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధిని కాంక్షిస్తున్న మెజారిటీ ప్రజల పిలుపు మేరకు తిరిగి కొత్తగూడెంలో పోటీ చేస్తున్నట్లు జలగం వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు నిర్ణీత సమయానికి, పలు ప్రాంతాలలో పర్యటిస్తూ, ఓటర్లను కలుస్తూ, తనను గెలిపించాలని కోరుతున్నారు. తన మద్దతుదారులు, అభిమానులు సైతం కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, నీతి, నిజాయితీ గల పాలన రావాలంటే కొత్తగూడెం నుండి జలగం వెంకట్రావును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. సోమవారం కెటిపిఎస్, రాంనగర్ కాంట్రాక్టర్స్ కాలనీ, ప్రశాంతినగర్, వికలాంగుల కాలనీ వెంకటేశ్వర కాలనీ రామాంజనేయ కాలనీ సైనిక్పురి కాలనీ గాంధీ కాలనీ మిలిటరీ కాలనీ, కేటీపీఎస్ కాలనీ రాంనగర్ విద్యానగర్ లలో జలగం తన అనుచరులతో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, జలగం వెంకట్రావు అన్నారు. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు కేటీపీఎస్ గేటు ముందు ప్రశాంత్ కాలనీ. వెంగళరావు కాలనీ. రామ్ నగర్ ( 8వ వార్డు) వార్డుల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ జలగం వెంకట్రావు. వెంగళరావు కాలనీలో ని స్థానిక సమస్యల గురించి మహిళలు వెంకట్రావు దృష్టికి తీసుకురావడం జరిగింది జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి జలగం మాట్లాడుతూ, బేస్ప్లాంట్ ని తొలగించడంతో కార్మికులు జిల్లా చెదిరి ఇతర ప్రాంతాల్లో పనులు చేసుకోవడం జరుగుతుంది నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే స్థానికులు స్థానికంగా ఉపాధి దొరికే అవకాశాలు ఉన్నాయి భవిష్యత్తులో నేను అసంఘటిత సంఘటిత కార్మికులకు స్థానికంగా ఉపాధి కల్పించే పనులు చేస్తానని. విద్యా వైద్యం పై దృష్టి పెడతానని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు . ప్రజలు సింహం గుర్తుకే ఓటేసి గెలిపించాలని కోరారు . కార్యక్రమాల అనంతరం. కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింత వెంకట్రావు నివాసానికి జలగం వెంకట్రావు వెళ్లి గెలుపే లక్ష్యంగా అందరు కలిసి పనిచేయాలని కోరారు.

# మోడీ, కేసీఆర్ పాలనలో పెరిగిన నిరుద్యోగం

**ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రతిపక్షం బలంగా ఉండాలి.**

**ఉపాధి ఉద్యోగాలు కల్పించకుండా ప్రజలు, నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం దారుణం**

**సిపిఎం అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించండి**

**రోడ్ షో కార్నర్ మీటింగ్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సోమయ్య.**



**ఇల్లందు, నవంబర్ 20 మనం న్యూస్ :** ఇల్లందు నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి దుగ్గి కృష్ణ సోమవారం ఇల్లందు పట్టణ పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికలలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దనెక్కిన మోడీ ప్రభుత్వం, యేటాజాబ్ క్యాలెండర్ తీస్తూ ఉద్యోగాలు కల్పిస్తామని కెసిఆర్లు నిరుద్యోగులను దగా చేసి నియంత పాలన సాగిస్తున్నారని వారి పాలనలకు చినరగీతం పాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి సోమయ్య ఓటర్లను కోరారు. సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి దుగ్గి కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ లేబర్ అడ్డా వద్ద సోమవారం రోడ్ షో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ధరలు ఆకాశాన్ని అంటాయని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహిళలు, కుల దురహంకార దాడులు, ప్రైవేటీకరణలు పెరిగాయన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహం ముద్రలు వేస్తూ కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ ఇబ్బందుల గురించి చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో పరకాల ప్రవేశపెట్టి ప్రజా మద్దతు పొందాలని చూస్తున్నారని అన్నారు. లక్షల కోట్ల అప్పులు చేసి, కనీసం ఉద్యోగులకు నెలనెలా సక్రమంగా జీతాలు ఇవ్వలేని దుస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. గ్రామాల్లో, వీధుల్లో మద్యం ఏరులై పారిస్తూ వచ్చే ఆదాయంపై ప్రభుత్వాన్ని నెట్టుకు రావడం సిగ్గుచేటన్నారు. అధికార పక్షాన్ని నిలదీయడానికి దుగ్గి కృష్ణకు నియోజకవర్గ ప్రజలంతా ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ, ఆదివాసి గిరిజన,సిఐటియు సంఘాల రాష్ట్ఆదివాసి గిరిజన,సిఐటియు సంఘాల రాష్ట్ర నాయకులు వజ్జ సురేష్, కూకట్ల శంకర్, పట్టణ నాయకులు మన్యం మోహన్ రావు, ఆలేటి కిరణ్ అబ్బాస్, సోమకృష్ణ సుజాత, బోస్, విజయ్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం బతకాలంటే ప్రతిపక్షం బలంగా ఉండాలి : సిపిఎం అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించండి : రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్, నియోజకవర్గం సమస్యలు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాలను సక్రమ దారిలో పెట్టడానికి ప్రత్యక్షం బలంగా ఉండాల్సిన అవసరం ఉందని సిపిఎం పార్టీ తరపున పోటీ చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి కృష్ణను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ ప్రజలను కోరారు. సోమవారం రోడ్ షో కార్నర్ మీటింగ్లో మాట్లాడారు. సిపిఎం బలపడితే ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు. రాష్ట్రంలో కార్మికులు, వ్యవసాయ కూలీలు, విద్యావంతులు అనేక వర్గాల వారు పనులు లేక వలస బాటన నగరాలకు పోతున్నారని అన్నారు. పరిశ్రమలను నెలకొల్పి ఇతరత్రా ఉపాధి పనులు కల్పించాల్సిన ప్రభుత్వం చేయకుండా పథకాల పేరుతో మెతుకులు చల్లుతోందన్నారు. పార్టీలు మారే వారిని ఓడించండిసుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించండిఅసెంబ్లీ అభ్యర్థి దుగ్గి కృష్ణఅభివృద్ధి కోసం అంటూ పార్టీలు మారే వారిని ఓడించాలని సిపిఎం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి దుగ్గి కృష్ణ నియోజకవర్గ ఓటర్లను కోరారు. సోమవారం మండల పరిధిలోని సుందరయ్య నగర్ లో జరిగిన రోడ్ షోలో మాట్లాడారు. ప్రజా ఉద్యమాలు చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని బ్యాలెట్ నెంబర్ 1 లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు, డివైడర్లు, షాపింగ్ కాంప్లెక్స్ లు కట్టి అభివృద్ధి చేశామంటున్నారని అన్నారు. భూగర్భగనులు అంతరించి, కార్మికుల సంఖ్య తగ్గిందని, యేటా పట్టణ జనాభా కూడా తగ్గుతోందని, వ్యాపారాలు సాగడం లేదని, సింగరేణి, ఏజెన్సీ భూములు ఉండటం వల్ల రియల్ ఎస్టేట్ లేక అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ప్రత్యాన్మాయ పరిశ్రమలు నెలకొల్పి ఉపాధులు కల్పించకుండా నిరుద్యోగులు ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు.

## చంద్రబాబు నాయుడు కు బెయిల్ రావడం పై హర్షం వ్యక్తం చేసిన

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుచాందావత్ రమేష్ బాబు**



**ఇల్లందు, నవంబర్ 20 (మనం న్యూస్) :** ఇల్లందు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాందావత్ రమేష్ బాబు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాలు ప్రకారంతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు స్కిల్ స్కామ్ లో రెగ్యులర్ బెయిల్ రావడంపై ఎంతో శుభ పరిణామం అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందావత రమేష్ బాబు తెలిపారు చంద్రబాబు నాయుడు చేయని తప్పుకు 52 రోజులు జైల్లో పెట్టి ఆనందించిన వైకాపా ప్రభుత్వంకు రేపు ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం అందిస్తాం అని నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నారా చంద్రబాబునాయుడు అలాంటి వ్యక్తి ఇలా తప్పు చేశారంటే ప్రజలు నమ్మరని కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడిందని వారు తెలిపారు,హైకోర్టులో బెయిల్ మంజూరు చేస్తూ ఇచ్చిన జడ్జిమెంట్లో న్యాయమూర్తి తెలిపిన విషయాలు వైకాపా ప్రభుత్వానికి చెంపపెట్టు అని ముఖ్యంగా 2021 లో కేసు నమోదు అయితే 2023 వరకు చంద్రబాబు నాయుడు కేసును ఎక్కడ ప్రభావితం చేయలేదని, అలాంటి ఆధారాలు కూడా లేవని న్యాయమూర్తి చెప్పారు, పన్ను ఎగవేతకు చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేదని, అలాంటి ఆధారాలు కూడా చూపెట్టలేక పోయారని న్యాయమూర్తి తెలిపారు, అలాగే జట్లెస్ జెడ్ ప్లస్ కేటగిరి భద్రత ఆలయంలో ఉన్న చంద్రబాబు ఎక్కడికో వెళ్లిపోతారని తాము భావించట్లేదని వారు తెలిపారు ఏదేమైనప్పటికీ చంద్రబాబు నీతి నిజాయితీ ప్రజలకు తెలుసు అని ఇక్కడ మరోసారి రుజువైందని రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్లో అధికారంలో చేపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇల్లందులో బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీలో టిఆర్ఎస్ కి మరో ఎదురు దెబ్బ



**ఇల్లందు, నవంబర్ 20 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సమ్మక్క సారక్క ఆలయ పరిసర ప్రాంగంలోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం పిఎసిఎస్ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు టిఆర్ఎస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ విధి విధానాలు సరిగా లేవని ఆయన వ్యవహార శైలి వల్ల టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని తెలిపారు ఈ కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు దమ్మలపాటి వెంకటేశ్వరరావు ఇల్లందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరగాయల జానీ పాషా, నాగరత్నమ్మ ల చేతుల మీదుగా కాంగ్రెస్ కండువాలు పప్పి పార్టీలోకి ఆహ్వానించారని తెలిపారు మెట్ల కృష్ణ తోపాటు బొజ్జయిగూడెం సర్పంచి చీమల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచి హేమలత, వార్డు మెంబర్ బి నరేష్, లక్ష్మి చింతా, స్వరూప, బాబురావు, కల్తి రమణ, గుగ్లోత్ నందు, గొగ్గల అన్నపూర్ణ, లతోపాటు మరో నలుగురు వార్డు మెంబర్లు, బొజ్జాయిగూడెం మొట్ల గూడెం గ్రామాలలోని 300 మంది స్థానిక ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అసలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయటానికి గల కారణమేమి అడగగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ భర్త వ్యవహార శైలి తన పద్ధతిలో మార్పులు లేక తనతో ఇమడలేక రాజీనామా చేస్తున్నామని వారి వల్ల ప్రజలకు ఇప్పటివరకు ఒరిగిందేమీ లేదని ఆయన ప్రగల్ బాలు తప్ప చేసింది ఏమీ లేదని ఇప్పటివరకు దళిత బంధు, రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు బంధు, ఆసరా, సొంతింటి పథకము, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇలా ప్రభుత్వ పథకాలలో ఏ పథకము మా గ్రామ పంచాయితీలో మాకు అందలేదని బొజ్జయిగూడెం ముట్లగూడెం గ్రామాలలోని ప్రజలు పార్టీపై విరక్తి చెంది టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడితే 6 పథకాల గ్యారంటీ పథకాలు మా గ్రామ ప్రజలకు అందుతాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయి శ్రేణులు మోట్లగూడెం బొజ్జాయిగూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.... ఇది ఇలా ఉండగా పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి బయలుదేరుతున్న నాయకులను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్ స్వయంగా బ్రతిమిలాడి మీకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తాము పార్టీ అభివృద్ధికి సహకరించండి గంటలపాటు వారి ఇళ్లల్లో తిరిగి బ్రతిమిలాటం జరిగింది అయినా వారే మాత్రం స్పందించకుండా వారి నిర్ణయంలో మార్పు లేదని టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

### మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ నిర్వహణ తీరుపై

# సమగ్ర అవగాహన పొందాలి

**మహబూబాబాద్, నవంబర్, 20 (మనం ప్రతినిధి) :** మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ నిర్వహణ తీరుపై సమగ్ర అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ నిర్వహణ తీరుపై ఏర్పాటు చేసిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్ తోపాటు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 101 డోర్నకల్ నియోజకవర్గంలో పాటు 102 మహబూబాబాద్ సంపూర్ణ నియోజకవర్గాలు ఉన్నాయని అలాగే ములుగు నియోజకవర్గముకు సంబంధించిన కొత్తగూడ, గంగారం ఇల్లందు నియోజకవర్గానికి చెందిన గార్ల బయ్యారం పాలకుర్తి నియోజకవర్గం కు చెందిన పెద్దవంగర తొర్రూరు మండలాలు ఉన్నాయని మొత్తంగా 773 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయగా మైక్రో అబ్జర్వర్లను 106 మందిని నియమించడం జరిగిందన్నారు. ఈనెల 30వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే పోలింగ్ ప్రక్రియ ను ఉదయం 5:30 గంటల నుండి మాకు పోలింగ్తో మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెబ్ కాస్టింగ్ ఉంటుందని సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ర్యాంపు, మరుగుదొడ్లు త్రాగునీరు వీల్ చైర్ సౌకర్యం పోలిం గ్ కు అనుకూలంగా



గదిలో లైటింగ్ సౌకర్యాలు త్రీ ప్లగ్గు పిన్ సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటుగా భద్రతా ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేపట్టామన్నారు. మైక్రో అబ్జర్వర్లు ఒకరోజు ముందుగానే పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఏమరపాటు తగదని అప్రమత్తంగా ఉండాలని పిఓ డైరీ ప్రతి రెండు గంటలకు నమోదు చేయడం జరుగుతున్నందున పోలింగ్ పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేస్తూనే ఉండాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలియజేశారు. అనుమానాలు ఉన్న పోలింగ్ కేంద్ర వివరాలను జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్ తన సెల్ ఫోన్ నెంబర్ను ఇస్తూ మెసేజ్ రూపంలో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధికారి సూర్యనారాయణ లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణమూర్తి జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ ఫోటో గుర్తింపు కార్డులు ఓటర్ కు మాత్రమే ఇవ్వాలి

**మహబూబాబాద్, నవంబర్ 20(మనం ప్రతినిధి) :** భారత ఎన్నికల కమిషన్ ఓటర్లకు అందజేసే ఓటర్ ఫోటో గుర్తింపు(ఎపిక్ ) కార్డులు ఓటరుకు మాత్రమే అందచేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏ పిక్ కార్డులు పంపిణీ పోలింగ్కు వాహనాల కేటాయింపు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ముందుగా ఓటర్ ఫోటో గుర్తింపు కార్డులను పంపిణీ చేసే ప్రక్రియను పోస్టల్ అధికారులతో సమీక్షిస్తూ... 64 వేలఎపిక్ కార్డ్ లను బుక్ చేశామని, జారీ అయిన ప్రతి కార్డ్ వివరాలతో నివేదిక అందజేయాలన్నారు. ప్రతి కార్డ్ ను సంబంధిత ఓటరు కు నేరుగా అంద జేసి రసీదు తీసుకోవాలన్నారు. ఓటరు అందుబాటులో లేనట్లయితే వారి కుటుంబ సభ్యులకు అందించి రసీదు తీసుకోవాలన్నారు. ఓటరు మృతి చెందినా, వారి కుటుంబం ఇల్లు మారి సమాచారం లేక మిగిలి పోయిన కార్డులను పోస్టల్ శాఖ అధికారులు కలెక్టర్ కార్యాలయం లోని ఎన్నికల విభాగం కు ఈ నెల 24వ తేదీ లోపుగా అందజేసి రసీదు పొందాలన్నారు. అంతేగాని ఇతరులకు ఎవ్వరికీ ఇవ్వరాదన్నారు. ఎపిక్ కార్డ్ ల విషయంలో సంబంధిత అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. అనంతరం ఎన్నికల పోలింగ్ సిబ్బంది సామాగ్రి చేరవేసేందుకు ఏర్పాటు చేయబోతున్న వాహనాల కేటాయింపు పై రవాణా అధికారులతో సమీక్షించారు. డోనకల్ నియోజకవర్గానికి 59 వాహనాలతో పాటు మరో అయిదు అదనంగా అలాగే మహబూబాబాద్



నియోజకవర్గానికి 61 వాహనాలతో మరో5 అదనంగా ఏర్పాటు చేయాలన్నారు. మొత్తంగా 130 వరకు ప్రైవేట్ స్కూలు బస్సులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సెక్టర్ అధికారులు కూడా రెండు రోజుల పాటు వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు మొబైల్ గా పర్యటిస్తున్నందున వాహనాలు ఏర్పాటు చేయవలసి ఉంటుందని నియోజకవర్గానికి 32 చొప్పున రెండు నియోజకవర్గాలకు 64 వాహనాలను సమకూర్చాలన్నారు. హోమ్ ఓటింగ్కు వాహనాలు అవసరమని కలెక్టర్ తెలియజేశారు వాహనాలకు జిపిఎస్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ రవాణా శాఖ అధికారి వెంకన్న నోడల్ అధికారి సురేష్ ఎన్నికల సెక్షన్ తాసిల్దార్ పవన్ కుమార్ సిబ్బంది రంజిత్ పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**తొర్రూరు నవంబర్ 20 (మనం న్యూస్):** కాంగ్రెస్ తోనే యువత అభివృద్ధి సాధ్యమని, పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే ఉపాధి అవకాశాలు దక్కుతాయని తొర్రూరు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,యువ నాయకుడు తూనం శ్రావణ్ కుమార్ లు అన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోరుతూ కాంగ్రెస్ యువజన నాయకుడు తూనం శ్రావణ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 2 వే ల మందితో సోమవారం డివిజన్ కేంద్రంలో గడపగడప ప్రచారం చేశారు. బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కరపత్రాలను అందజేశారు. అనంతరం కౌన్సిలర్ రోజా, యూత్ నాయకుడు శ్రావణ్ లు మాట్లాడుతూ...6 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన దయాకర్ రావు పాలకుర్తి నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలు ఆస్తులు కూడబెట్టేందుకు రాజకీయాల్లోకి రాలేదని, ప్రజా సేవ చేసేందుకే వచ్చారని స్పష్టం చేశారు. అమెరికా నుంచి వచ్చిన వాళ్లు అమెరికాకే వెళతారని గులాబీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, ఎర్రబెల్లి ఓడిపోయాక వెళ్ళేది అమెరికాకేనని స్పష్టం చేశారు. పదవిలేని సమయంలోనే ప్రజాసేవకు వందల కోట్లు ఖర్చు చేసిన ఘనత ఝాన్సీ రెడ్డి కుటుంబానిదని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ అన్నారు. బీఆర్ఎస్ బుటకపు హామీలు ఇస్తుందన్నారు. పేదల



సొంత ఇంటి కలను నెరవేర్చలేదన్నారు.యువకులకు ఉద్యోగాలు కల్పించాల్సింది బెల్ట్ షాపులు పెంచి తాగుడుకు బానిసల్ని చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ళు కట్టుకునేందుకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు ఇవ్వనుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు పెదగాని సోమయ్య,తిరుపతి రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, స్థానిక కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్, నాయకులు బిక్షం గౌడ్, ధరావత్ సోమన్న, యాదవ్,సాయి ముఖేష్,మనోహర్, రామ్మూర్తి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ లేని పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలకు బార్ కేడింగ్ చేయించాలి....కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 20(మనం ప్రతినిధి) :** ప్రహరీ లేని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల భద్రతకు తప్పనిసరిగా బార్కేడింగ్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన లను పరిశీలించేందుకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మహబూబాబాద్ మండలంలోని వి.ఎస్. లక్ష్మీపురం గ్రామంలోని హై స్కూల్ ను సందర్శించారు. మన ఊరు మన బడి ప్రణాళికలో పాఠశాల కు అభివృద్ధి పనులు మంజూరైనప్పటికీ చేపట్టకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధుల్లో ఉత్సాహం లేకపోవడం అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు రాకపోవడం వంటి కారణాలతో విద్యార్థులు నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఇది సరికాదన్నారు. పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినందున బార్కేడింగు తప్పనిసరిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో గదులను పరిశీలిస్తూ పోలింగ్కు అనుకూలంగా ఉన్నాయా లేవా వాటిల్లో చేపట్టే పనులు ఏర్పాటు చేసే సౌకర్యాలు అధికారులకు వివరించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ భగవాన్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి.... గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



**మరిపెడ, నవంబర్ 20 (మనం న్యూస్) :** నేడు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభనకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నందున సుమారు లక్ష మంది హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడి నవీన్ రావు తో కలిసి ముఖ్యమంత్రి సభ పనుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ! డోర్నకల్ నియోజకవర్గం నుండి సుమారు లక్ష మందికి తగ్గకుండా నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకొని, తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పరిశీలనలో బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి మాణిక్యం, జడ్పిటిసి తేజావత్ శారద రవీందర్, మాజీ ఎంపీపీ వెంకన్న, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపురంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**తొర్రూరు, నవంబర్ 20 (మనం న్యూస్) :** పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డిల



ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ...ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు భీమా, రైతుబంధు పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గద్దల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ కొత్తూరు బ్రహ్మయ్య, యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, నాయకులు తీగల సంజీవరెడ్డి, బొమ్మెర భాష తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

## పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి దయాకర్ రావు



**తొర్రూరు నవంబర్ 20 (మనం న్యూస్ ):** ముదిరాజ్ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని, సీఎం కేసీఆర్ సహకారంతో భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర శాసన మండలి చైర్మన్ బండా ప్రకాష్ లు పాల్గొన్నారు. ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు కొత్తూరు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మేళనంలో దయాకర్ రావు మాట్లాడుతూ... తెలంగాణలో మత్స్యకారుల సంఘంలో నాలుగున్నర లక్షల మందికి సభ్యత్వం నమోదైందని, ఇంకా 2 లక్షల మందికి సభ్యత్వం ఇప్పించే అవకాశం ఉందన్నారు. ఆ ప్రక్రియ కూడా పూర్తి చేస్తాన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాశ్‌కు సీఎం కేసీఆర్ అవకాశం కల్పించారని, ముదిరాజ్‌లకు తెలంగాణ ప్రభుత్వం తగిన గౌరవాన్ని ఇస్తున్నదని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ సర్కారు వైపే ముదిరాజ్‌లు ఉన్నారని, సీఎం కేసీఆర్ పాలనను మరోసారి కోరుకుంటున్నారన్నారు. విపక్షాల మాటలు నమ్మి ఆగం కావద్దని ఆలోచించి ఓటు వేయాలని కోరారు.పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపానని, ఎన్నికల్లో విపక్షాల అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేయాలని కోరారు.ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదిగే దిశగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా సొసైటీలు, మత్స్యశాఖల ద్వారా అధికారాన్ని కట్టబెట్టినట్టు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో 5 ఎకరాల్లో ముదిరాజ్ భవన్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యానంతరం ఏ ఒక్క ముఖ్యమంత్రి ముదిరాజ్‌లను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ నేత కేసీఆర్ సీఎం అయ్యాక ముదిరాజ్‌ల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు,కుంటలు నింపి ఉచితంగా రొయ్యలు, చేపలను వదిలి మత్స్యకారులందరినీ ఆదుకున్నారని తెలిపారు. ముదిరాజులు ఒక్కసారి మాట ఇస్తే తప్పరని,ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజారిటీతో గెలిపించేందుకు ముదిరాజులు సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ పాలకుర్తి కన్వీనర్ చిక్కుడు రాములు, అధ్యక్షులు మాచర్ల ఎల్లయ్య, మహాసభ వరంగల్ అధ్యక్షుడు చొప్పరి సోమయ్య, యూత్ నాయకులు శోభన్, కార్యదర్శులు గంధం చంద్ర మూర్తి,సాధు రాములు, దేవరుప్పుల మండల అధ్యక్షుడు సోమశేఖర్, రాయపర్తి మండల అధ్యక్షుడు కాశీనాదం, పెద్ద వంగర మండల అధ్యక్షుడు దయాకర్, కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార పోరులో హోరెత్తిస్తున్న యశస్విని రెడ్డి

## ఒక్క అవకాశం ఇవ్వండి

## ప్రజల సేవకురాలిగా మిగిలిపోతాను

## భారీ మెజార్టీతో గెలిపిద్దాం

## మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు







**పెద్దవంగర, నవంబర్ 20, (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రచార పోరులో ఝాన్సీ యశస్విని రెడ్డి దూసుకుపోతున్నారు, సోమవారం మండలంలోని కాన్వాయ్ గూడెం, గుంట్లకుంట, కొరిపల్లి, మొత్య తండా, పోచారం, వడ్డెకోతపల్లి, పెద్దవంగర గ్రామాల్లో గడపగడప ప్రచారంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి కి వివిధ గ్రామాల ప్రజలు డప్పు చప్పులు, కోలాటాలతో బతుకమ్మలతో టపాసులతో ఘన స్వాగతం పలికారు, ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి ఏమి చేయలేదని అన్నారు, సంక్షేమ పథకాలు ఇప్పుడు గుర్తుకొచ్చాయాని తొమ్మిది సంవత్సరాల నుండి ఏం అభివృద్ధి చేయకుండానే ప్రజలను మభ్యపెడుతూ ప్రజల సొమ్మును దండిగా సంపాదించుకున్నారని విమర్శించారు. గతంలో ఇక్కడి పాలకులు అభివృద్ధి కుంటుపడేసారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మీరంతా కంకణం కట్టుకోవాలని, కాంగ్రెస్ గెలిస్తేనే అన్ని రంగాల అభివృద్ధి ,పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక ఆరు గ్యారెంటీ మేనిఫెస్టో పథకాలను తప్పకుండా అమలు చేస్తామని, జాబు క్యాలెండర్ తో యువకులకు ఉద్యోగాల కోసం పరీక్షలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలంతో పాటు సొంతింటి కల నెరవేరుస్తానని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను ప్రతి గడపగడపకు తిరిగి వివరించారు, ఈ సందర్భంగా మాది జెడ్పి ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగించడం కోసమే, పేద బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీని ఆదరించి ప్రతి ఒక్కరు యశస్విని రెడ్డిని గెలిపించి మన సత్తా ఏంటో చూపించాలని అన్నారు, అమూల్యమైన ఓటును చేతి గుర్తు పై వేసి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు నిరంజన్ రెడ్డి, నెమరుగొమ్ముల శైలారావు, మరియు వివిధ గ్రామాల యూత్ గ్రామాల అధ్యక్షులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## మండలంలో బిజెపి నాయకుల విస్తృత ప్రచారం



**గార్ల, నవంబర్ 20 (మనం న్యూస్) :** గార్ల మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో బిజెపి పార్టీ అద్యక్షులు జస్వంత్ ఠాగూర్ ఆద్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి ధరావత్ రవీంద్ర నాయక్ గెలుపు కొరకు నాయకులు కార్యకర్తలు సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గార్ల మండలంలోని బూత్ ల వారిగా ఇంటింటి ప్రచారం చేసి కమలంపూవు గుర్తుకు ఓటు వేసి బిజెపి పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో గార్ల మండలం నుంచి భారతీయ జనతా పార్టీకి అత్యధిక ఓట్లు పడతాయని గార్ల మండల ప్రజలు భారతీయ జనతా పార్టీ బంజారా గాంధీ యొక్క గెలుపును ఆశిస్తున్నారని ప్రజలు మభ్యపెట్టే పార్టీలపై నమ్మకాన్ని కోల్పోయి పేద ప్రజల బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై పాటుపడే నరేంద్ర మోడీ బాటలో నడుస్తారని, ఇల్లెందు గడ్డపై కాషాయ జెండా తప్పకుండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి రావుక విమల్ కుమార్ జెన్ ,ఇల్లందు నియోజకవర్గం కో కన్వీనర్ తోడేటి నాగరాజు, జిల్లా నాయకులు జంపాల శ్రీను ,అజ్మీర రాము ,మండల నాయకులు బుచ్చిబాబు ,దేవా, శివకృష్ణ, ఎడ్ల రాజశేఖర్ ,చిరంజీవి ,వీరస్వామి ,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ తోనే బహుజనుల రాజ్యాధికారం

## బీఎస్పీ పార్టీకి ఓట్లు వేయాలని కోరిన అజ్మీర వెంకన్న



**గార్ల, నవంబర్ 20 (మనం న్యూస్)** : రాష్ట్ర బిఎస్పి పార్టీ అద్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తోనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యమని ఇల్లందు నియోజకవర్గ బిఎస్పి పార్టీ అద్యక్షులు అజ్మీర వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఇల్లందు నియోజక వర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బాదావత్ ప్రతాప్ గెలుపే ధ్యేయంగా ఆయన సుడి గాలి ప్రచారం నిర్వహించారు.అందులో భాగముగా వినూత్న శైలిలో కూరగాయల,టీ దుకాణ, మిర్చి బజ్జీలబండి, కిరాణ షాపుల దారులను ఓట్లు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ బిఎస్పీ తోనే బహుజనులు రాజ్యాధికారం సాధించవచ్చని బహుజన బిడ్డనని నియోజకవర్గ ప్రజలు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఎస్పీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు మంచి అవకాశాలు కల్పించడంతో పాటు విద్య వైద్యం విషయంలో భారీ మార్పులు తీసుకొచ్చి పేదవారికి అందేటట్టుగా చేస్తామని అన్నారు.గ్రామాలలో బహుజన తల్లులు టిఫిన్ లు చేసుకొని తినలేని పరిస్థితిలో ఉన్నారని తెలుసుకొని భావోద్వేగానికి గురి అయ్యారు.బహుజన రాజ్యం వస్తే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు ,బీసీల జన గణన చేస్తాము అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు సంపత్, పాండు,జీవన్,వాక్య, నవీన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యాతోనే గ్రామాల సమగ్రాబివృద్ధి



**మరిపెడ, నవంబర్ 20 (మనం న్యూస్) :** గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తో సాధ్యమని ఊల్లెపల్లి సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఊల్లెపల్లి గ్రామంలోని రామాలయ మందింరంలో రెడ్యా నాయక్ గెలుపును కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింట విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రేషన్ కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం,రైతుబంధు రూ.16 వేలు, ఐదు లక్షల బీమా సౌకర్యం ఆసరా పింఛన్ రూ. 5016లు దివ్యాంగులకు రూ. 6016లు వంటి తదితర పథకాలు అమలు చేస్తామన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సుభిక్ష పాలనకు ఓటర్లు సంఘీభావం ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుండా సునీత వీరన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మోర చిన్న వెంకన్న ,బిఆర్ఎస్ నాయకులు చల్లమల్ల శ్రీనివాస్ రెడ్డి, మోర పెద్ద వెంకన్న, రాసమల్ల సత్యనారాయణ ,ఉల్లెందుల రామచంద్రు ,మల్సూర్ ,రాసమల్ల వెంకన్న, రాజాబాబు ,మన్నెం శ్రీను ,శంకర్ ,మోర రమేష్, సుంకిరెడ్డి వెంకన్న ,వీరన్న, ఉప్పలయ్య, వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి

గ్రామీణ ప్రాంతాలలో బిజెపికి ఆదరణ



**గుండాల, నవంబర్ 20 (మనం న్యూస్) :** గుండాల మండలం వ్యాప్తంగా ప్రచారంలో బిజెపి పార్టీ దూసుకుపోతుంది ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులు అడుగడుగునా బిజెపిని ఆదరిస్తున్నారని పినపాక నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి పోడియం బాలరాజు విజయం ఖాయమని బిజెపి గుండాల మండల అధ్యక్షుడు సోలం సతీష్ అన్నారు. సోమవారం గుండాల మండల పరిధిలోని రోళ్లగడ్డ, లింగగూడెం పంచాయతీలో విస్తృత ప్రచార నిర్వహించారు. కన్నాయిగూడెం ,నరసాపురం, రోళ్ల గడ్డ ,దేవలగూడెం ,లింగగూడెం చింతలపాడు, చీమల గూడెం లక్ష్మీపురం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి పోడియం బాలరాజును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప ప్రకాష్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు, గోగ్గల కృష, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు గంగాధరి జయమ్మ, సరోజినీ, ఉదయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో హస్తం గెలుపు ఖాయం

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారాల వేణు



**బూర్గంపహాడ్ నవంబర్ 20 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారాపాక గ్రామం లో కార్యకర్తలకు క్రియాశీల సభ్యులకు వాల్యూ ఇవ్వలేని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకత్వం రాజకీయంగా ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అని.. సూచనాప్రాయంగా తెలియజేసిన వారాల వేణు ఎలక్షన్ కు టైం లో అందరిని ఆదరించి అభివృద్ధి పథంలో నడపాల్సిన నాయకత్వం ఫెయిల్యూర్ దిశగా పయనిస్తుందని దానిపై దృష్టి సారించలేని ఇలాంటి నాయకత్వం వల్ల పినపాకలో టిఆర్ఎస్ ఓటమి ఖాయం పాయం విజయం ఖాయం అని అంటున్న కాంగ్రెస్ శ్రేణులు పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అనీ... ఆ విషయం గత ఎన్నికల్లో హస్తం గుర్తుపై గెలిచి టిఆర్ఎస్ పార్టీలోకి జంపైన ఎమ్మెల్యేకి తెలుసు అని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ జెండా రెపరెపలాడీలా గెలుపునందించారు ఈ ఎలక్షన్లలో కూడా హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ జెండా అని తలెత్తి చూసేలా చేస్తారని నాకు నమ్మకం ఉంది అంటూ వారాల వేణు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు...

## ఎస్.కె బాబు కుటుంబానికి ఆర్థిక సహాయం



**పినపాక, నవంబర్ 20 (మనం న్యూస్ ) :** పినపాక మండలం, మల్లారం గ్రామానికి చెందిన ఎస్.కె బాబు గత కొంతకాలం క్రితం మరణించడంతో వారి కుటుంబ దీన స్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం చలించిన హృదయంతో తన వంతు సహాయంగా ధశ దిన కర్మలకు 25 కేజీ ల రైస్ బ్యాగ్, వెయ్యి రూపాయలు నగదు మృతి చెందిన బాబు కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భగా రామనాథం మాట్లాడుతూ ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, నేను ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.మండలంలో ఎవరికీ ఎటువంటి ఆపద వచ్చిన తన వంతు సహాయం అందిస్తున్నారని, ఇటువంటి సేవా గుణం కలిగిన నాయకత్వ లక్షణాలు ప్రతీ ఒక్క నాయకుని లో ఉంటే పేదరికాన్ని కొంతమేరా నిర్మూలించవచ్చునని ఆ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియచేసారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడిగ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాలం బుజ్జిబాబు, కొమరం వెంకటేశ్వర్లు, జాడి రాంబాబు, పడిగ వీరబాబు, తుమ్మల వెంకటేశ్వర్లు, సోలం రాజేష్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్ కే సాధ్యం

ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

గుండాలలో భారీ బైక్ ర్యాలీ



**గుండాల, నవంబర్ 20 ( మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గుండాల మండలంలో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గుండాల మండలంలోని శెట్టిపల్లి , గోరకల మడుగు, చెంబునిగూడెం, వెన్నెల బైలు, గలబ, గుండాల మండల వ్యాప్తంగా వివిద గ్రామాలలో ప్రచార నిర్వహించి ప్రజలను ఓటు వేయవలసిందిగా కోరారు. గుండాల మండల కేంద్రంలోని పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .గుండాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ వద్ద రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టిందని , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్వంత స్థలం కలిగి ఉన్న పేదలకు సొంత ఇల్లు కట్టించేందుకు 5 లక్షల రూపాయల మంజూరు చేస్తుందన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు ప్రతినెల 2500 చెల్లిస్తుందని ,ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇంట్లో చదువుకునే ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ సూటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, రైతులకు కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరాకు 15000 పెట్టుబడి సాయం, వ్యవసాయంపై ఆధారపడి వరి పంట పండించే రైతులకు మద్దతు ధర అదనంగా మరో 500 బోనస్ కింద కలిపి చెల్లిస్తుంది అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తుందని అన్నారు. గుండాల మండలంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి మాత్రమేనని రేగా కాంతారావు ఎమ్మెల్యేగా ఉండి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఎమ్మెల్యేగా ,ప్రభుత్వ విప్ గా, పార్టీ అధ్యక్షుడిగా మూడు పదవుల్లో ఉండి కూడా రేగ కాంతారావు అభివృద్ధి చేసింది శూన్యమని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో సొంత డబ్బా కొట్టుకుంటున్నాడని , ప్రజలు త్వరలో రేగా కాంతారావుకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నవంబర్ 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు . ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం నాయకులు బట్టు గాంధీ ,గుండాల మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య ,ఈసం పాపారావు ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు, మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ఎస్కే ఖదీర్ తెలుగుదేశం పార్టీ పినపాక నియోజకవర్గం సమన్వయకర్త ఇల్లందుల నరసింహులు ,టీజేఏసీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, సిపి ఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ రమేష్, షాహేద్, రాజేష్, చంద్రశేఖర్, ఇస్రా రు, వెంకటేశ్వర్లు ,చంటి ,మోహన్, ఈసం రాజబాబు, మోకాళ్ళ శంకర్, పూనెం సమ్మయ్య ,రవి వర్మ ,మోల్కం మధు , మల్లయ్య టిడిపి, సీపీఐ, టీజేఏసీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనుల వద్దకు ప్రచారం అంటున్న బిఆర్ఎస్ నాయకులు



**బూర్గంపహాడ్ నవంబర్ 20 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసుకుంటున్న వారికి బి అర్ ఎస్ పార్టీ మేనిఫెస్టోని వివరించడం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ,అమలు చేయబోయే సంక్షేమ పథకాలు గురించి ప్రతి కుటుంబానికి ధళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, వివాహం అయిన మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద 3000,కళ్యాణ లక్ష్మి ని 200116/- కు పెంచడం, ఆసరా పెన్షన్ ని కూడా 5016/- కు, రైతు బంధు 16000/-,అందరికీ సన్నబియ్యం, మహిళ సమాక్యలకు సొంత భవనాలు,కే సి ఆర్ బీమా 500000/-, గ్యాస్ సిలిండర్ 400/- లకు, కేసిఆర్ ఆరోగ్య రక్ష కింద 15 లక్షలు,ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో ఎన్నెన్నో పథకాలకు పెట్టారని వివరించటం జరిగింది కనుక బి అర్ ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు కారు గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరు అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, అనుబంధ సంగ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### నిజాలను నిర్భయంగా ప్రజలకు చేరవేసి,

## సమాజ శ్రేయస్సు కోరుకునేవారు పత్రికా ప్రతినిధులే

అలాంటి వారిపై ఎమ్మెల్సీ తాత మధు, భద్రాచలం నాయకులు అవమానకర వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

భద్రాచల శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య



**భద్రాచలం, నవంబర్ 20 ( మనం న్యూస్ ) :** సమాజంలో జరిగే మంచి చెడులను,రాజకీయ,ఆర్థిక విషయాలను ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా,సమాజ శ్రేయస్సు కోసం,వారి కలం,గళంతో నిత్యం వార్త కథనాల ద్వారా ప్రజలకు తెలియజేసే పత్రికా ప్రతినిధులను పై, ఎమ్మెల్సీ తాతా మధు,భద్రాచల బిఆర్ఎస్ నాయకులు అధికార మదంతో అవమానకరంగా వారితో వ్యవహరించటాన్ని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నాం అని పొదేం వీరయ్య తెలిపారు.భద్రాచలం పత్రికా ప్రతినిధుల గురించి ఎమ్మెల్సీ తాతా మధుకి ఏమి తెలుసు,ప్రత్యేక రాష్ట్ర తెలంగాణ ఉద్యమంలో, భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అనే నినాదంతో ఉద్యమం చేసి,ఆమరణ దిగిక్షలు సైతం చేసి, ఈరోజు భద్రాచల ప్రాంతం తెలంగాణలో ఉండటానికి కారణమైన నిజమైన పోరాటయదులు భద్రాచలం పత్రిక ప్రతినిధులు అని అన్నారు. భద్రాచలం గురించి వారు పోరాడుతూ,భద్రాచల ప్రజలలో చైతన్యం తెచ్చి, ఉద్యమ జ్వాలను రగల్చకపోతే, ఈరోజు పోలవరం ముంపులో భద్రాచలం జల సమాధి అయ్యుండేది, భద్రాద్రి గడ్డకే ఊపిరి పోసిన పత్రికా ప్రతినిధులను అవమానించడం, భద్రాచలం నియోజకవర్గ ప్రజలను అవమానించి నట్టే, భద్రాచలం ప్రాంతానికి మంచి చేయడానికి నిత్యం శ్రమించే పత్రిక ప్రతినిధులను అవమానించటానికి ఎమ్మెల్సీ తాత మధుకి ఏ అధికారం ఉంది అని ప్రశ్నించారు. ఖమ్మం వాసికి భద్రాచలం పత్రిక ప్రతినిధులపై పెత్తనం ఏంటి, తెలంగాణ ఉద్యమ సమయంలో అసలు భారతదేశంలో ఉన్నాడా అని ప్రశ్నించారు. ఇకనైనా పత్రికా ప్రతినిధులపై మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని, బేశరత్తుగా పత్రికా ప్రతినిధులకు క్షమాపణ కోరాలని ప్రకటన ద్వారా ఈ ప్రకటన ద్వారా ఆయన అన్నారు....